ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం

Your Ad Here.

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

## చిరుత దాడిని తిప్పికొట్టిన చిన్నోడు

**ధైర్యంగా రాళ్లు రువ్వుతో ఎదుర్కొన్న 11 ఏళ్ల బుడతడు**

ముంబై,నవంబర్22 చిరుతపులి ఎదురైతే పరుగో పరుగు అంటాం. కానీ ఒక చిన్నపిల్లవాడు ధైర్యంగా చిరుతతో పోరాడిన తీరును చూస్తే ఆశ్చర్యం వేస్తుంది. ఇంతకీ ఆ చిన్నారి వయసు ఎంతో తెలుసా.. కేవలం 11 ఏండ్లు మాత్రమే. ఇంత చిన్న ప్రాయంలో ఎదురుగా మృత్యుదేవతలా చిరుత ఉంటే అంత ధైర్యంగా పోరాడటం నిజంగా ఆశ్చర్యకరమే. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. మహారాషలోని పాలర్

➢ 2వ పేజిలో..

SUNDAY 23RD NOVEMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 233 COST : 3\- KHAMMAM, TELANGANA

ఆదివారం 23 నవంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 233 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



## రాష్ట్రపతికి గవర్నర్, సిఎంల వీడ్కోలు

హైదరాబాద్,నవంబర్22 హైదరాబాద్‌లో రాష్ట్రపతి దరౌపది ముర్మ పర్యటన ముగిసింది. ఒకరోజు పర్యటన కోసం వచ్చిన ఆమె శనివారం మధ్యాహ్నం ఇక్కడి నుంచి పుట్టపర్తికి బయలుదేరి వెళ్లారు. బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సిఎం రేవంత్ రెడ్డిలు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సిఎం జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మేయర్ విజయలక్ష్మి కూడా పాల్గొన్నారు. ఇదిలావుంటే హైదరాబాద్‌లో సిఎం రేవంత్‌ను మధ్యప్రదేశ్ సిఎం మోహన్ యాదవ్ కలుసుకున్నారు. మర్యాద పూర్వకంగానే కలిసినట్లు తెలిపారు. యాదవ్‌ను సిఎం సాదరంగా ఆహ్వానించారు.

# పెన్నే కదాని తృణీకరిస్తే గన్నై కూల్చింది

- కవులు, కళాకారులతోనే తెలంగాణ సాకారం
- ఉద్యమకారులను నాటి పాలకులు విస్మరించారు
- చదువుకోని అందెశ్రీ రాష్ట్ర గీతం అందించిన ఘనుడు
- ఆయన లేకుండా తెలంగాణ ఉద్యమసభలు లేవు
- అందెశ్రీ సంస్మరణ సభలో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,నవంబర్22 (అక్షరం న్యూస్)

తెలంగాణ మలిదశ ఉద్యమంలో కవులు, కళాకారులు కీలక పాత్ర పోషించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. వారే ముందుండి ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకుని వెళ్లారని అన్నారు. వారు లేకుంటే తెలంగాణ లేదని అన్నారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన అందెశ్రీ సంతాప సభలో సీఎం ప్రసంగించారు. ఉద్యమానికి కవులు, కళాకారులు ఇచ్చిన ఊపుతోనే తెలంగాణ సాకారమైందని, ఇది ఎవరూ కాదనలేని నిజమన్నారు. అంతేగాకాకుండా వారే తెలంగాణ ఉద్యమాన్ని భుజాన వేసుకుని మోసారని అన్నారు..



ఎన్నడూ బడికి వెళ్లని అందెశ్రీ అద్భుతమైన జయజయహే తెలంగాణ పాట రాశారు. బడికి వెళ్ళని అందె శ్రీ రాసిన జయ జయ హే తెలంగాణ గీతం రాసిన చరిత్ర తెలంగాణకు ఉంది అని రేవంత్ తెలిపారు. బాధతో.. ఉద్వేగంతో చెప్తున్నా.. తెలంగాణ

➢ మిగతా 2వ పేజిలో..

# సింథటిక్ డ్రగ్స్ మహా ప్రమాదం

- ప్రపంచ ఉగ్రవాదానికి దాంతోనే ఊపిరి
- రెండింటి ఆర్థిక మూలాలనూ దెబ్బతీయాలి
- అందుకు ప్రపంచదేశాలు కలిసి పని చేయాలి
- జీ20 సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు
- యుద్ధాలు, అంతర్యుద్ధాలతో పేద దేశాలకు భారం
- ఉక్రెయిన్, పాలస్తీనా పరిష్కారానికి కృషి చేద్దాం
- పర్యావరణ లక్ష్యాలను సాధిద్దాం: జీ20 తీర్మానం



జోహెన్నెస్‌బర్గ్, నవంబరు 22: (అక్షరం న్యూస్)

ఉగ్రవాదం-మాదకద్రవ్యాల వెన్ను విరిచేందుకు జీ-20 ఉమ్మడిగా కృషి చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఫెంటానిల్ లాంటి సింథటిక్ డ్రగ్స్ సరఫరా, వినియోగం శరవేగంగా విస్తరిస్తోందని, ఉగ్రవాదానికి ఇంధనంగా పనిచేస్తున్న ఈ సమస్యను సత్వరమే అరికట్టాల్సి ఉందని చెప్పారు. ఫెంటానిల్ లాంటి సింథటిక్ డ్రగ్స్ వల్ల ప్రజారోగ్యం దెబ్బతినడమే కాకుండా, సమాజంలో సుస్థిరత ప్రమాదంలో పడుతుందని, ప్రపంచ భద్రతకు ముప్పు ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం ఆయన ఇక్కడ జీ20 సదస్సులో ప్రసంగించారు. ఉగ్రవాదం-మాదకద్రవ్యాల నెట్‌వర్క్ వెన్ను విరిచేందుకు జీ20 దేశాల ఆర్థిక, పాలన, భద్రత వ్యవస్థలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. నెట్‌వర్క్ మధ్య నిధుల సరఫరా జరగకుండా చూడాలని, ఉగ్రవాద సంస్థలకు ఫండింగ్ అందకుండా చూడాలని పిలుపునిచ్చారు. ప్రపంచ దేశాలన్నీ కలిసికట్టుగా పనిచేస్తేనే ఇది సాధ్యమవుతుందని చెప్పారు. ఈ సదస్సులో మోదీ నాలుగు అంశాలను ప్రతిపాదించారు. అందులో ఉగ్రవాదం-మాదకద్రవ్యాల నెట్‌వర్క్ మొదటి అంశం. ప్రపంచంలోని అన్ని జాతుల జీవన విధానాల్లోని ప్రత్యేకతను కాపాడుకుంటూ తర్వాతి తరాలకు అందించే విషయంలోనూ ప్రపంచ దేశాలు శ్రద్ధ చూపాలన్నారు. ఆఫ్రికా దేశాల ప్రజల నైపుణ్యాన్ని ప్రపంచ అవసరాలకు తగ్గట్లుగా పెంపొందించే శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. భారత్ పది లక్షల మంది ఆఫ్రికన్ నిపుణులను తయారుచేసే బాధ్యతను తీసుకుంటుందని చెప్పారు. జీ20 దేశాలు ప్రకృతి విపత్తులు, ఆరోగ్య అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధంగా అంతర్జాతీయ ఆరోగ్య రక్షణ వ్యవస్థలను రూపొందించాలని కోరారు. సూడాన్, కాంగో, పాలస్తీనా, ఉక్రెయిన్‌లలో శాంతి కోసం భారతదేశం పని చేస్తుందని ప్రకటించారు. శుక్రవారం రాత్రి ఆయన జోహెన్నెసబర్గ్‌లో ప్రవాస భారతీయులను కలిశారు. శనివారం బ్రిటన్ ప్రధాని స్టార్మర్‌తో ఐరాస సెక్రెటరీ జనరల్ ఆంటోనియో గూటెర్‌సతో సమావేశం అయ్యారు. ఆస్ట్రేలియా, కెనడా

➢ మిగతా 2వ పేజిలో..



## 37 మంది నక్సల్స్ లొంగుబాటు

- వీరిలో 25 మంది మహిళలు
- ఆజాద్ సహా ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులూ డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట సరెండర్
- ఆయుధాలతో లొంగిపోయిన ఖమ్మం కమిటీ
- సీఎం రేవంత్‌రెడ్డి పిలుపుతో లొంగుబాట్లు
- అందరికీ కలిపి 1.41 కోట్ల రివార్డు అందజేత
- లొంగిపోయిన వారికి పునరావాసం, భద్రత
- మిగిలిన వారూ జనజీవన స్రవంతిలో కలవాలి
- మావోయిస్టులకు డీజీపీ పిలుపు
- నేడో, రేపో అగ్రనేతల లొంగుబాటు?

➢ 2వ పేజిలో..

## 5లక్షల కోట్ల భూములకు రెక్కలు

- 5వేల కోట్లకే అస్మదీయులకు కట్టబెట్టే కుట్ర
- ప్రభుత్వ తీరును తప్పుపట్టిన హరీష్ రావు

హైదరాబాద్,నవంబర్22 (అక్షరం న్యూస్)

పారిశ్రామిక అవసరాల కోసం 50-60 ఏళ్ల కిందట కేటాయించిన భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే కుట్ర జరుగుతోందని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ హయాంలో.. అజామాబాద్ పారిశ్రామిక భూములను క్రమబద్ధీకరించినప్పుడు.. ఎస్ఆర్ఓ రేట్ల కంటే 100శాతం నుంచి 200 శాతం అధికంగా వసూలు చేయాలని ఒక చట్టం చేశాం. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 30 శాతానికే అప్పగించాలని చూస్తోంది. 7 రోజుల్లో



దరఖాస్తులు 7 రోజుల్లో ఆమోదాలు 45 రోజుల్లో పూర్తి క్రమబద్ధీకరణ ఎవరికి

➢ మిగతా 2వ పేజిలో..

## జిల్లా కాంగ్రెస్ కమిటీలకు కొత్త అధ్యక్షులు

- బీసీలకు పట్టం
- జిల్లా కాంగ్రెస్ కమిటీలకు కొత్త అధ్యక్షులు
- 9 మంది ఓసీలు, ఎస్టీ-6, ఎస్సీ-5, ఇద్దరు మైనారిటీ నేతలకు పట్టం
- ఐదుగురు ఎమ్మెల్యేలు, శాట్ చైర్మన్ కూడా..
- సంగారెడ్డి, రంగారెడ్డి మినహా 33 జిల్లాలు, 3 కార్పొరేషన్లకు నియామకం
- 36 మందితో జాబితా ప్రకటించిన ఏఐసీసీ
- నియామకాల్లో సామాజిక సమతుల్యం



జాబితాలో ఐదుగురు మహిళా నేతలు

➢ 2వ పేజిలో..

# పెన్నే కదాని తృణీకరిస్తే గన్నై కూల్చింది

➢ మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర ప్రజలు జయ జయ హే తెలంగాణ పాటకు గౌరవం దక్కాలని కోరుకున్నారు. ఉద్యమంలో ప్రతి నాలుక మీద, ప్రతి వేదిక మీద జయ జయ జయహే తెలంగాణ పాట నిలిచింది.. తెలంగాణ గీతం స్ఫూర్తి నింపిన కవులు, రచయితలను కించపరిచే విధంగా గత పాలకుల చర్యలు ఉన్నాయని సీఎం రేవంత్ అన్నారు.అందెశ్రీ పాట లేకుండా తెలంగాణ ఉద్యమంలో ఒక్క సభ కూడా జరగలేదని గుర్తు చేశారు. ఊరూరా పాటలతో అందెశ్రీ ఉద్యమానికి ఊపిరిలూదారని అన్నారు. కానీ, తెలంగాణ సాకారమైన తర్వాత ఆ పాట మూగబోయింది. ఆయనను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పాలకుల దృష్టిలో పదేళ్లు మూగబోయి ఉండొచ్చు కానీ.. తెలంగాణ ప్రజల గుండెల్లో నిత్యం గానమై నిలిచిందన్నారు. . తెలంగాణ

ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన వారిని కనుమరుగు చేసే ప్రయత్నం ఆనాడు జరిగిందన్నారు. కవి రాసే పెన్నుల మీద మన్ను కప్పితే.. అవి గన్నులై మొలకెత్తుతాయ్.. మీ గడీలను కుప్పకూలుస్తాయ్ అన్న నినాదాన్ని అందెశ్రీ నిజం చేశారని సిఎం రేవంత్ అన్నారు. ప్రజలు కోరుకున్న జయ జయహే తెలంగాణను.. రాష్ట్ర గీతంగా ప్రకటించడమే కాకుండా.. ప్రతి బడిలో పాడాలి, పాఠ్య పుస్తకాల్లో రాయాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. తెలంగాణ ప్రజలు ఎంత అమాయకంగా కనిపిస్తారో.. అంత చైతన్యవంతులని తెలంగాణ ఉద్యమమే రుజువు చేసిందన్నారు.ఈ గడ్డ మీద ప్రజలు అహంకారాన్ని, అధిపత్యాన్ని సహించలేరని, అందుకు నడుస్తున్న చరిత్రే సాక్షాత్కారమని అన్నారు. ఎన్ని వజ్రాలు ఉన్నా.. కోహినూరు వజ్రం ప్రత్యేకం. అలాగే ఎందరు కవులు ఉన్నా.. డా.అందెశ్రీ ప్రత్యేకంఅని సీఎం అన్నారు. తెలంగాణ ప్రాంతం ఎంత ప్రేమ చూపిస్తుందో.. అంతే పోరాటాన్ని కూడా చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలు, కవులు, కళాకారులూ ఎన్నో పోరాటాలు చేశారు.. గతంలో నిజాం సర్కార్ వాళ్ళను సైతం ఎదురొడ్డి పోరాడిన చరిత్ర తెలంగాణకు ఉందని సీఎం చెప్పారు. గద్దర్, గోరేటి వెంకన్న వంటి ఉద్యమకారులు తెలంగాణ మలి దశ ఉద్యమాన్ని రూపకల్పన చేశారు.

తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం జయ జయ హే తెలంగాణ పాటను ప్రభుత్వం గుర్తించింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన రావాలని అందె శ్రీ, గద్దర్ అన్న లాంటి వాళ్ళ స్ఫూర్తి తోనే ఏర్పడింది. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వారి కుటుంబాలకు అండగా నిలవాలని నిర్ణయం తీసుకున్నాం. వారి కుటుంబాలకు ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయించుకున్నాం. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనంతరం 9 మంది ఉద్యమ కారులను గుర్తించడం జరిగింది. అంతేకాకుండా రాబోయే రోజుల్లో ఫ్యూచర్ సిటీలో వారి కుటుంబానికి ఇళ్లను నిర్మించి అండగా నిలుస్తాం. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర తెలంగాణ ఉద్యమ కారులది. దేశంలో ఎస్సి వర్గీకరణ అమలు చేసిన చరిత్ర తెలంగాణ రాష్ట్రానిది. వర్గీకరణ అనేది ప్రభుత్వంలో భాగస్వామ్యం అయ్యేలా ఉండాలి.. అలాగే సమాజాన్ని ముందుకు నడిపించాలానే ఉద్దేశంతో నిర్ణయం తీసుకున్నాం. రాష్ట్రమంత్రి వర్గంలో దళితులకు పెద్ద పీట వేయడం అనేది సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఆకాంక్షల మేరకే నిర్ణయాలు తీసుకున్నాం.' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

సమాజంలో ఎన్ని వజ్రాలు ఉన్నా కోహినూర్ వజ్రనిదే అసలైన గొప్పతనం.. అలాగే కళాకారులు ఎంతమంది ఉన్నా అందె శ్రీ అన్న.. కోహినూర్ వజ్రంలా నిలుస్తాడు అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

కార్యక్రమంలో మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, ఆచార్య కోదండరాం, మాజీ ఎంపీ వి.హనుమంతరావు పలువురు కవులు, గాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందెశ్రీ చిత్రపటం వద్ద అందరూ నివాళి అర్పించారు. జయజయహేతో సభ మార్మోగింది. అందెశ్రీ అమర్ రహే అన్న నినాదాలు మిన్నంటాయి.

# 37 మంది నక్సల్స్ లొంగుబాటు

హైదరాబాద్, నవంబరు 22(అక్షరం న్యూస్)

వరుస లొంగుబాట్లు, ఎన్‌కౌంటర్లతో కకావికలమవుతున్న మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు కొయ్యడ సాంబయ్య అలియాస్ ఆజాద్, అప్పాసి నారాయణ అలియాస్ రమేశ్, దండకారణ్య స్పెషల్ జోనల్ రాష్ట్ర కమిటీ సభ్యుడు ముచ్చకి సోమడా అలియాస్ ఎర్రా సహా 37 మంది శనివారం డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట లొంగిపోయారు. వీరిలో 25 మంది మహిళలు ఉన్నారు. వారు పెద్దసంఖ్యలో ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. ఇందులో ఒక ఏకే 47, రెండు ఎస్‌ఎల్‌ఆర్ లు, నాలుగు పాయింట్ 303 తుపాకులు, ఒక జీ3 తుపాకీతోపాటు 346 తూటాలను పోలీసులకు స్వాధీనం చేశారు. కాగా, లొంగిపో యిన వారిలో ఏడుగురు ఖమ్మం డివిజనల్ కమిటీ సభ్యులు ఉన్నారు. ఖమ్మం డివిజనల్ ఏరియా కమి టీ సభ్యుడు నూపో గంగా అలియాస్ నీలేశ్, మడవి సుక్కా, కర్టం మోటు, ఉయుకే బిచ్చే, పూనెం ఉంగి, అబ్కా రైమోతి, కుడియం దేవే పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరితోపాటు భద్రాద్రి కొత్తగూడెం డివిజనల్ కమిటీ సభ్యుడు సోడి సుక్కి, సోడి పైకీ, సోడి హిడ్మా కూడా లొంగిపోయిన వారిలో ఉన్నారు. ఇక ఇటీవల ఏపీలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించిన మాడ్వి హిడ్మా ఆధ్వర్యంలో పనిచేసిన పీఎల్‌జీఏ బెటాలియన్-1 ప్లాటూన్-బి కమాండర్ మాడ్వి కోసా, సెక్షన్-బి కమాండర్ నుపో సుక్కి కూడా లొంగిపోయారు. సౌత్ బస్తర్ డివిజనల్ కమిటీకి నాయకత్వం వహిస్తున్న రాష్ట్ర కమిటీ సభ్యుడు సోమడా తన దళంలోని ఇద్దరు డివిజనల్ కమాండ ర్లు, ఏడుగురు ఏరియా కమిటీ సభ్యులు, 13 మంది సభ్యులతో కలిసి లొంగిపోయారు. కాగా, ఆజాద్, అప్పాసి నారాయణ, సోమడా పేరిట ఒక్కొక్కరిపై రూ.20లక్షల చొప్పున రివార్డు ఉంది. వీరికి ఈ మొత్తంతోపాటు డివిజనల్ కమిటీ సభ్యులకు రూ.5 లక్షల చొప్పున ఏరియా కమిటీ సభ్యులకు రూ.4 లక్షలు, పార్టీ సభ్యులకు రూ.లక్ష చొప్పున, మిగిలిన వారికి రూ.25 వేల చొప్పున అందజేస్తున్నట్లు డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు రూ.1.41 కోట్లను డీడీ రూపంలో అందజేశారు.

### మూడు డివిజనల్ కమిటీలు ఖాళీ..

పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు మావోయిస్టులు లొంగిపోతున్నారని డీజీపీ శివధర్‌రెడ్డి అన్నారు. తాజా లొంగుబాట్లతో మావోయిస్టు పార్టీ ఖమ్మం డివిజనల్ కమిటీ, భద్రాద్రి కొత్తగూడెం కమి టీ, సౌత్ బస్తర్ డివిజనల్ కమిటీలు ఖాళీ అయినట్లేనన్నారు. ఇక కేంద్ర, రాష్ట్ర కమిటీల్లో మిగిలిన ముప్పాళ్ల లక్ష్మణ్‌రావు అలియాస్ గణపతి, రాజిరెడ్డి, తిప్పిరి తిరుపతి, గణేశ్, బడే చొక్కారావు, పవనానంద రెడ్డి, జోడే రత్నాబాయి, లోకేశ్ చందర్, శేఖర్, ముప్పిడి సాంబయ్య, మేకల మనోజ్, కర్రా వెంకటరెడ్డి, గంగిడి సత్యనారాయణ రెడ్డి కూడా లొంగిపోయి జనజీవన స్రవంతిలోకి రావాలని కోరారు. వారి భద్రతకు పూర్తి హామీ ఇస్తున్నామన్నారు. లొంగిపోయిన వారికి పునరావాసం, స్వేచ్ఛగా జీవించే అవకాశం కల్పిస్తామని చెప్పారు. రాష్ట్రంలో ఈ ఏడాది 465 మంది మావోయిస్టులు లొంగిపోయారని, ఇంకా రాష్ట్ర కమిటీలో పనిచేస్తున్న 59 మంది కూడా లొంగిపోవాలని పిలుపునిచ్చారు. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీలో మిగిలిన 8 మందిలో ఐదుగురు తెలంగాణవారే ఉన్నారని తెలిపారు. వీరిలో ఒకరు తీవ్ర అనారోగ్యంతో కదలలేని స్థితిలో ఉన్నట్లుగా తమకు సమాచారం ఉందన్నారు.

### సిద్ధాంతపరమైన విభేదాల వల్లే..

మావోయిస్టు పార్టీ సాయుధ దళాల నాయకులు, సభ్యుల సంఖ్య రోజు రోజుకూ క్షీణిస్తోందని డీజీపీ అన్నారు. భద్రతా దళాల నిరంతర ఒత్తిడి వల్ల పార్టీకి చెందిన కీలక నెట్‌వర్క్‌లు నిర్వీర్యమయ్యాయని, ప్రజల నుంచి మద్దతు కరవైన క్రమంలో వారి ముందు లొంగుబాటు అవకాశం మాత్రమే ఉందని స్పష్టం చేశారు. మావోయిస్టు పార్టీలో అంతర్గతంగా సిద్ధాంతపరమైన విభేదాలు రావడంతో భవిష్యత్తు కార్యాచరణపై నాయకత్వ స్థాయి క్యాడర్లలో తీవ్ర అసంతృప్తి ఏర్పడిందన్నారు. సిద్ధాంతపరమైన భావజాలం, క్షేత్ర స్థాయిలో వాస్తవాల మధ్య ఏర్పడిన అంతరం వల్ల దశాబ్దాలుగా పార్టీలో ఉన్న సీనియర్ సభ్యులు తీవ్ర నిరాశకు గురవుతున్నట్లు అర్థమవుతోందన్నారు. హిడ్మా ఎన్‌కౌంటర్ వెనుక తెలంగాణ ఎస్‌ఐబీ పాత్ర ఉంద న్న ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. కాగా, పార్టీ అగ్రనేతల్లో కొంద రు లొంగిపోయేందుకు వివిధ మార్గాల ద్వారా పోలీసులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది.

### అంతా పిన్న వయస్కులే

లొంగిపోయిన 37 మంది నక్సల్స్‌లో 25 మంది మహిళలే ఉండగా, వీరిలో 22 మంది 20-25 ఏళ్లలోపువారే. వీరిలో చాలా మంది మావోయిస్టు పార్టీలో సప్లయ్, ప్రొటెక్షన్, గార్డు, టైలరింగ్ విధులు నిర్వహించారు. వీరిలో కొంతమందితో మాట్లాడినపుడు.. వచ్చీరాని తెలుగులో మాట్లాడారు. పార్టీ చెప్పిన పనిని తాము చేశామని, ఇప్పుడు భద్రతే ప్రశ్నార్థకంగా మారడంతో జనజీవన స్రవంతిలో కలిసేందుకు వచ్చామని చెప్పారు. ఈ ఆడపిల్లల భవిష్యత్తు గురించి ఏమి చర్యలు తీసుకుంటారని ఎస్‌ఐబీ ఐజీ సుమతిని ప్రశ్నించగా.. ప్రతి అమ్మాయి బాధ్యతనూ తాము తీసుకుంటామని చెప్పారు.

### మా మధ్య విభేదాల్లేవు: ఆజాద్

మావోయిస్టు పార్టీ నాయకత్వంలో తమ మధ్య విభేదాలు లేవని లొంగిపోయిన మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆజాద్ అన్నారు. పార్టీకి చెప్పే లొంగిపోవడానికి వచ్చామని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో జనజీవన స్రవంతిలో కలవడమే మంచిదని, మిగతా వారు కూడా బయటకు రావాలని కోరారు. కాగా, మారుతున్న పరిస్థితులు, పనిచేయలేని నిర్బంధం, అడుగడుగునా పోలీసు క్యాంపుల మధ్య పార్టీ కోసం పనిచేయలేని పరిస్థితి ఏర్పడిందని మరో రాష్ట్ర కమిటీ సభ్యుడు సోమడా అన్నారు. అందుకే లొంగిపోతున్నట్లు చెప్పారు.

### ఆయుధాలతో లొంగిపోతే డబుల్ బొనాంజా

మావోయిస్టులు తమ ఆయుధంతో సహా లొంగిపోతే వారికి డబుల్ బొనాంజా ఆఫర్‌ను పోలీసులు ఇస్తున్నారు. వారిపై ఉన్న రివార్డుతోపాటు ఆయుధానికో రేటును ఖరారు చేశారు. కేంద్ర హోంశాఖ మార్గదర్శకాలకు అనుగుణంగా మావోయిస్టులు స్వాధీనం చేసిన ప్రతి ఆయుధానికీ ఒక ప్రోత్సాహక బహుమతి ఇస్తున్నట్లు డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. ఏకే 47 రైఫిల్‌కు రూ.4 లక్షలు, ఎస్‌ఎల్‌ఆర్‌కు రూ.2 లక్షలు, 303 రైఫిల్‌కు రూ.లక్ష ఇస్తున్నారు. శనివారం లొంగిపోయిన మావోయిస్టులు అప్పగించిన ఆయుధాలకుగాను వారికి ఇచ్చే రివార్డుకు అదనంగా రూ.13 లక్షలను డీజీపీ అందజేశారు.

# ప్రపంచ సంరక్షుడిగా హిందూ సమాజం

హిందువులు ఉనికి కోల్పోతే ప్రపంచానికే ప్రమాదం

ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్

ఇంఫాల్,నవంబర్22 ప్రపంచాన్ని నిలబెట్టడంలో హిందూ సమాజం కీలకమని రాష్ట్రీ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ అన్నారు. హిందువులు ఉనికి కోల్పోతే ప్రపంచానికే ఉనికి ఉండదని పేర్కొన్నారు. ప్రపంచంలోని ప్రతి దేశం అన్ని రకాల పరిస్థితులను చూసిందని, యునాన్ (గ్రీస్) మిస్ర్ (ఈజిప్టు), రోమ్ వంటి సామ్రాజ్యాలు, నాగరికతలు కనుమరుగైనా హిందూ సమాజం చెక్కుచెదరలేదని చెప్పారు. జాతుల మధ్య ఘర్షణలతో ఇటీవల కాలంలో అట్టుడికిన మణిపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మోహన్ భాగవత్ మాట్లాడుతూ, హిందూ సమాజం ధర్మానికి ప్రపంచ సంరక్షుడిగా ఉందన్నారు. భారత్ అంటే అమర నాగరికతకు పేరని, సమాజంలో అలాంటి నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకున్నందునే హిందూ కమ్యూనిటీ చెక్కుచెదరకుండా ఉందని, హిందువులు ఉనికి కోల్పోతే ప్రపంచమే ఉనికి కోల్పోతుందని అన్నారు. ఇండియాలో ఉన్నవారంతా హిందువులేనని, హిందూ వారసత్వానికి చెందినవారే ముస్లింలు, క్రిస్టియన్లని చెప్పారు. దేశ పటిష్టతకు ఆర్థిక స్వావలంభన చాలా కీలకమని మోహన్ భాగవత్ అన్నారు. దేశ నిర్మాణంలో మిలటరీ సామర్థ్యం, నాలెడ్జ్ కెపాసిటీకి సమ ప్రాధాన్యత ఉందని చెప్పారు. దేశ నిర్మాణం జరగలాంటే బలం కావాలని, బలం అంటే ఆర్థిక సామర్థ్యమని చెప్పారు. ఆధిపత్యం అనే పదానికి ఒక్కోసారి విపరీత అర్థం వస్తుందన్నారు. అయితే మన దేశ ఆర్థిక వ్యవస్థ ఎవరిపైనా ఆధారపడకూడదని అన్నారు. ఇదేమంత కష్టమైన పని కూడా కాదని చెప్పారు. నక్సలిజం తగ్గుముఖం పట్టడంపై మాట్లాడుతూ, నక్సలిజాన్ని ఇంకెంత మాత్రం సహించేది లేదని సమాజం నిర్ణయించుకోవడమే ఇందుకు కారణమని అన్నారు. బ్రిటిష్ వారిపై జరిగిన స్వాతంత్ర్య పోరాటాన్ని ఈ సందర్భంగా ఆయన ఉదహరించారు. 'బ్రిటిష్ సామాజ్యంలో రవి అస్తమించదు. కానీ ఇండియాలో వారి సూర్యుడు అప్పటికే అస్తమించాడు. 90 ఏళ్లపాటు ప్రయత్నాలు సాగించాం. అణచివేతకు ఎన్నడూ తలవంచలేదు. కొన్నిసార్లు మన గళం బలహీనంగా ఉండి ఉండవచ్చు, కొన్ని సార్లు బలంగా వినిపించి ఉండవచ్చు. కానీ మన గళం ఎన్నడూ మూగవోలేదు' అని మోహన్ భాగవత్ వివరించారు.

## చిరుత దాడిని తిప్పికొట్టిన చిన్నోడు

➢ మొదటి పేజీ తరువాయి

జిల్లాలోని కాంచడ్ ప్రాంతంలో పదకొండేళ్ల కువారా అనే బాలుడు పాఠశాల నుంచి తిరిగి వస్తుండగా వెనుక నుంచి చిరుతపులి దాడి చేసింది. తాను వేసుకున్న బ్యాగ్‌పై చిరుత పంజా విసిరిన వెంటనే అప్రమత్తమైన బాలుడు గట్టిగా కేకలు వేస్తూ.. తన స్నేహితుడితో కలిసి ఆ చిరుతపై ఎదురు దాడి చేయడం ప్రారంభించారు. ఆ చిన్నారి రాళ్లను చిరుతపులిపై విసరడం, అలాగే ఆ చిన్నారి తోటి స్నేహితులు కేకలు విని దగ్గర్లోని ప్రజలు కర్రలు, రాళ్లతో పరిగెత్తి రావడం చూసిన చిరుత వెంటనే అడవిలోకి పారిపోయింది. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు, అటవీశాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. చిరుత దాడి చేసినప్పుడు కూడా భయపడకుండా ధైర్యం, సమయస్ఫూర్తితో దానిని తరిమికొట్టిన కువారాను అధికారులు అభినందించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ.. చిరుతపులిని గుర్తించడానికి కెమెరా ట్రాప్‌లను, థర్మల్ డ్రోన్‌లను ఉపయోగిస్తున్నామని, బోన్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. చిరుత దాడిలో కువారా చేతికి గాయం కావడంతో చిన్నారిని ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. వాస్తవానికి చిరుత దాడి సమయంలో విద్యార్థి స్కూల్ బ్యాగ్ వేసుకొని ఉండడం వల్ల పెను ప్రమాదం తప్పిందని చెప్పారు.

## 5లక్షల కోట్ల భూములకు రెక్కలు

➢ మొదటి పేజీ తరువాయి

లాభం చేకూర్చడానికి ఈ వేగవంతమైన ప్రక్రియ అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు తీరని నష్టం చేస్తున్నారు. రూ.5లక్షల కోట్లు రావాల్సిన భూములకు కేవలం రూ.5వేల కోట్లు మాత్రమే ఎలా వస్తాయి? రెండు సంవత్సరాల బ్జడెట్‌కు సరిపడా నిధులు వచ్చే నిర్ణయాన్ని ఏకపక్షంగా ఎలా తీసుకుంటారని నిలదీసారు. మంత్రిమండలి, అసెంబ్లీలో చర్చించకుండా ఎలా నిర్ణయం తీసుకుంటారు? రూ.లక్షల కోట్ల విలువైన భూములను ఆగమేఘాల మీద ఎలా అప్పగిస్తారు? రెండు నెలల్లోనే పక్రియ అంతా పూర్తి చేయటం వెనుక కుట్ర ఏమిటి? భూములను బహిరంగ మార్కెట్‌లో వేలం వేస్తే.. రూ.5లక్షల కోట్లు వస్తాయి. ప్రభుత్వ అవసరాలకు కూడా భూమి లేకుండా ఎలా విక్రయిస్తున్నారు. కాలుష్య కారక పరిశ్రమలను మాత్రమే ఓఆర్‌ఆర్ అవతలకు పంపించాలనేది పాలసీ. కానీ, ఈ ప్రభుత్వం గ్రీన్ ఇండస్ట్రీలను కూడా బయటికి పంపిస్తోంది. 9,290 ఎకరాల భూముల ద్వారా కాంగ్రెస్ నేతలు జేబులు నింపుకొంటున్నారు. పరిశ్రమల కోసం ఇచ్చిన భూములను మల్టీపర్పస్ అవసరాలకు ఎలా అనుమతిస్తారు. భారీ కుంభకోణంపై కేంద్రంలోని భాజపా ఎందుకు స్పందించటం లేదని హరీశ్‌రావు ప్రశ్నించారు.

## జిల్లా కాంగ్రెస్ కమిటీలకు కొత్త అధ్యక్షులు

న్యూఢిల్లీ/హైదరాబాద్, నవంబరు22(అక్షరం న్యూస్)

తెలంగాణలో స్థానిక సంస్థల సమరానికి సిద్ధమవుతున్న వేళ.. జిల్లాలకు కాంగ్రెస్ పార్టీ కొత్త సారథులను నియమించింది. రంగారెడ్డి, సంగారెడ్డి మినహా పార్టీ పునర్వ్యవస్థీకరించుకున్న 33 జిల్లాలు, 3 కార్పొరేషన్‌లకు డీసీసీ అధ్యక్షుల నియామకం జరిపింది. ఈ మేరకు 36 మందితో కూడిన జాబితాను ఏఐసీసీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ శనివారం ప్రకటించారు. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆమోదం మేరకు ఈ నియమాకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని తెలిపారు. కాగా, డీసీసీ అధ్యక్షుల నియామకాల్లో పార్టీ సామాజిక సమతుల్యం పాటించింది. 14 డీసీసీలను బీసీలకు కట్టబెట్టింది. 9 మంది ఓసీలు, ఆరుగురు ఎస్టీలు, ఐదుగురు ఎస్సీలు, ఇద్దరు మైనారిటీలకు అవకాశం కల్పించింది. వీరిలో ఐదుగురు మహిళలు ఉన్నారు. ఐదుగురు ఎమ్మెల్యేలు, ఒక కార్పొరేషన్ చైర్మన్‌కు సైతం డీసీసీ అధ్యక్ష పదవులు దక్కాయి. డీసీసీ అధ్యక్షులుగా నియమితులైన ఎమ్మెల్యేల్లో బీర్ల అయిలయ్య (ఆలేరు), మేడిపల్లి సత్యం (చొప్పదండి), మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ (రామగుండం), వెడ్మ బొజ్జు (ఖానాపూర్), చిక్కుడు వంశీకృష్ణ (అచ్చంపేట), తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ (శాట్) చైర్మన్ కె.శివసేనారెడ్డి ఉన్నారు. కాగా, గత అసెంబ్లీ ఎన్నికల్లో మేడ్చల్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయిన వజ్రేశ్‌కుమార్ యాదవ్, ఆదిలాబాద్ ఎంపీ స్థానానికి పోటీచేసి ఓడిన ఆత్రం సుగుణను డీసీసీ అధ్యక్షులుగా కాంగ్రెస్ నియమించింది. వీరితోపాటు ఉమ్మడి వరంగల్ జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్‌గా పనిచేసిన లకావత్ ధన్వంతి, తెలంగాణ ఉద్యమకారుడు, ఉస్మానియా విద్యార్థి నేత పున్నా కైలాశ్ నేతకు సైతం డీసీసీ అధ్యక్ష పదవి దక్కింది.

## సింథటిక్ డ్రగ్స్ మహా ప్రమాదం

➢ మొదటి పేజీ తరువాయి

ప్రధానమంత్రులతో ఒకేసారి సమావేశమయ్యారు.

### అమెరికా అడ్డుకున్నా...

జీ20 దేశాధినేతల సమావేశంలో శనివారం ఒక తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ తీర్మానాన్ని అడ్డుకొనేందుకు అమెరికా చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. అమెరికా జీ20లో సభ్యురాలైనా ఈ సమావేశానికి రాలేదు. దక్షిణాఫ్రికాలోని తెల్లజాతి రైతుల మీద ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి అమెరికాకు నచ్చడం లేదు. పైగా జీ20 తీర్మానంలోని భాష అమెరికాకు అభ్యంతరకరంగా ఉంది. ఈ కారణంగా జీ20 సదస్సుకు వెళ్లొద్దని అమెరికా ప్రతినిధులను ట్రంప్ ఆదేశించారు. జీ20 తీర్మానం ప్రకారం అభివృద్ధి చెందుతున్న దేశాలకు భారంగా మారిన కాంగో, పాలస్తీనా, ఉక్రెయిన్ తదితర యుద్ధాలను, అంతర్యుద్ధాలను పరిష్కరించేందుకు జీ20 దేశాలు చొరవ తీసుకుంటాయి. పర్యావరణ సమస్య మీద శాస్త్రీయ డేటా ఉన్నప్పటికీ దాన్ని ట్రంప్ వ్యతిరేకిస్తున్నారు. జీ20 దేశాలు మాత్రం డేటా మీద విశ్వాసాన్ని ఉంచి నిర్దేశిత లక్ష్యాలను గడువులోగా సాధించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తాయి. వర్ధమాన దేశాల అప్పుల సమస్య పరిష్కారానికి కూడా మార్గాలను అన్వేషిస్తాయి. వర్ధమాన దేశాలను కేవలం ఖనిజం ఎగుమతి దేశాలుగా మాత్రమే చూడకుండా వెలికితీసే దేశంలోనే విలువను జోడించే ప్రయత్నం చేస్తారు. అంటే, గనుల దగ్గరే అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి సహకరిస్తారు.

## ఢిల్లీ పేలుళ్ల కేసులో ముమ్మర దర్యాప్తు

### శ్రీనగర్‌లో మరొకరి అరెస్ట్

శ్రీనగర్,నవంబర్22 దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ పేలుడు ఘటనలో దర్యాప్తు బృందాల అరెస్టుల పర్వం కొనసాగుతోంది. జైషే ఉగ్రవాద సంస్థతో సంబంధాలున్న వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్ కేసుకు సంబంధించి శ్రీనగర్ నివాసి ఒకరిని జమ్మూకశ్మీర్ పోలీస్ స్టేట్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ శనివారంనాడు అరెస్టు చేసింది. బతమలూ ఏరియాకు చెందిన ఇతనిని తు÷ల్ నియాజ్ భట్‌గా గుర్తించారు.గత అక్టోబర్‌లో నౌగామ్‌లోని బన్‌పోరలో పోలీసులు, భద్రతా సిబ్బందిని బెదిరిస్తూ పోస్టర్లు వెలిసాయి. దీనిపై శ్రీనగర్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించడంతో వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్ వెలుగు చూసింది. శ్రీనగర్ సీనియర్ ఎస్పీ డాక్టర్ జీవీ సుందీప్ చక్రవర్తి ఈ విచారణను పర్యవేక్షించి, సీసీటీవీ అనాలసిస్ చేపట్టడంతో మొదటి ముగ్గురి అనుమానితులు పట్టుబడ్డారు. ఆరిఫ్ నసీర్ దర్ అలియాస్ సాహిల్, యాసిర్ ఉల్ అష్రాఫ్, మక్సూద్ అహ్మద్ దర్ అలియా షాహిద్‌లను అరెస్టు చేశారు. వీరిని విచారించిన దర్యాప్తు సంస్థలు ఇర్ఫాన్ అమ్మద్ అనే మరో వ్యక్తిని పట్టుకున్నారు. అతను గతంలో పారామెడిక్‌గా పనిచేసి ఇమామ్‌గా మారాడని, పోస్టర్లు సరఫరా చేయడంతో పాటు డాక్టర్లను రాడికల్స్‌గా మార్చినట్లు గుర్తించారు. క్రమంలోనే ఫరీదాబాద్‌లోని అల్ ఫయిదా యూనివర్శిటీలో సోదాలు నిర్వహించారు. డాక్టర్ ముజఫర్ గనాయే, డాక్టర్ షహీన్ సయీద్‌లను అరెస్టు చేసి 2,900 కిలోల పేలుడు పదార్ధాలను స్వాధీనం చేసుకున్నారు. డాక్టర్ గనాయ్, కారు పేలుడులో చనిపోయిన సూసైడ్ బాంబర్ ఉమర్ నబి, ముజఫర్ రాథెర్‌లతో కూడిన కోర్ గ్రూప్ ఈ పేలుడు కుట్రకు ప్రధాన కారణమని దర్యాప్తు సంస్థలు అనుమానిస్తున్నాయి. ముజఫర్ రాథెర్ పరారీలో ఉన్నాడు.

## మెప్మా కార్యక్రమాలపై అర్పిలతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన కమిషనర్



కరీంనగర్/జమ్మికుంట/నంబర్ 22/అక్షరం న్యూస్ :
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మెప్మా కార్యక్రమాలపై అర్పిలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. శనివారం ఈ కార్యక్రమానికి కమిషనర్ మహమ్మద్ అయాజ్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ స్వరూప రాణి, డీఎంసీ శ్రీవాణి లు హజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెప్మాలో ఉన్న అర్పిలు మీకు కేటాయించిన ప్రతి సంఘానికి లోన్ ఇప్పించడం, వాటిని ఎప్పటికప్పుడు చెల్లించే విధంగా చూసుకోవాలన్నారు. కరీంనగర జిల్లాలో కొన్ని అంశాలలో జిల్లాలో మొదటి స్థానంలో ఉన్నారని వారు అన్నారు. అలాగే అన్ని కార్యక్రమాలలో ముందుండాలన్నారు. అంతకుముందు పిడి గా బాధ్యతలు తీసుకున్న తర్వాత మొదటి సారిగా జమ్మికుంట మున్సిపాలిటీ కి వచ్చిన స్వరూప రాణికి టి.ఎల్.ఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు పూల మొక్క అందించి స్వాగతం పలికారు. అనంతరం మెప్మా లో అర్పిగా పని చేస్తున్న అబేదభాను పలు రకాల ఫోటో ఫ్రేమ్ లను వారికి అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి ఆర్.ఏం. షేక్ మధార్, ఇంచార్జ్ టిఎంసి మల్లీశ్వరి, డిపిఎం సతీష్, శ్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ రాజేందర్, సి.ఎల్.అర్పిలు జ్యోతి, మంజుల, టి.ఎల్.ఎఫ్. ఓబిలు కవిత, గీత, లావణ్య, స్వర్ణ రేఖ లతో పాటు ఆర్పీలు, సమాఖ్యల ఓబీలు పలువురు పాల్గొన్నారు.

## కామారెడ్డి డిసిసి అధ్యక్షుడిగా ఆలే మల్లిఖార్జున్



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్ 22/ అక్షరంన్యూస్:కాంగ్రెస్ పార్టీరాష్ట్రవ్యాప్తంగా నూతనడిసిసి అధ్యక్షులనునియమించింది
ఇందులోభాగంగాకామారెడ్డి డిసిసి అధ్యక్షు డిగామండలకేంద్రానికిచెందినఆలే మల్లి ఖార్జున్ నియమితుల య్యారు డిసిసి అధ్య క్ష పదవికికామారెడ్డిజిల్లానుంచి28మంది ద రఖాస్తుచేసుకోగాఅధిష్టానంఆయన వైపే మొగ్గుచూపిందిఈమేరకుశనివారం ఏఐసీ సీ ప్రధానకార్యదర్శి కెసివేణుగోపాల్ అధికా రికంగాఉత్తర్వులుజారీచేశారు ఆయన ప్ర స్తుతంనిజాంసాగర్ మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగాకొనసాగుతున్నారు

## జమ్మికుంట మాజీ ఎంపీపీ ఏ బూసి రామస్వామి మొదటి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన నాయకులు.



కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 22/అక్షరం న్యూస్:
జమ్మికుంట పట్టణంలోని విద్యోదయ విద్యాసంస్థల వ్యవస్థాపకులు జమ్మికుంట మాజీ ఎంపీపీ ఏ బూసి రామస్వామి మొదటి వర్ధంతి వేడుకలను పట్టణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, జమ్మికుంట సొసైటీ సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్, మాజీ కౌన్సిలర్ పొనగంటి రాము హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో విద్యోదయ విద్యాసంస్థలు స్థాపించి ఎంతోమంది విద్యార్థులను డాక్టర్లుగా ఉపాధ్యాయులుగా మేధావులుగా తీర్చిదిద్దిన ఘనత రామస్వామికే దక్కుతుందని అన్నారు. మండలంలో ఎంపీపీగా పని చేసిన కాలంలో గ్రామీణ ప్రాంతంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గాజుల భాస్కర్, అరుణ్, పొనగంటి మధు, తోట లక్ష్మణ్ పొనగంటి విష్ణు, బోనగిరి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా సంగీతం శ్రీనివాస్ నియామకం



-హర్షం వ్యక్తం చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు

రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ నవంబర్ 22 (అక్షరం న్యూస్) తెలంగాణలోని అన్ని జిల్లాలకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను కాంగ్రెస్ అధిష్టానం నియమించింది. ఇందులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సంగీతం శ్రీనివాసును నియమించింది. గతంలో కాంగ్రెస్ సిరిసిల్ల పట్టణ అధ్యక్షునిగా రాష్ట్ర నాయకునిగా పనిచేశారు. శ్రీనివాస్ పార్టీ కి చేసిన సేవలను గుర్తించి జిల్లా అధ్యక్షునిగా నియమించింది. కాంగ్రెస్ పార్టీ సంగీతం శ్రీనివాసును జిల్లా అధ్యక్షునిగా నియమించినందుకు జిల్లాలోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళలు అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళాల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు తీసుకొస్తుంది

- కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మండల అధ్యక్షులు రాచపల్లి రాజ్ కుమార్
- ఇందిరా మహిళా శక్తి పథకం ప్రారంభం
- మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం




కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 22/అక్షరం న్యూస్:
మహిళ అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను తీసుకొస్తుందని కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మండల అధ్యక్షులు రాచపల్లి రాజ్ కుమార్ అన్నారు. మండలంలోని బిజిగిరి షరీఫ్ గ్రామంలో మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇచ్చిన చీరలను మహిళలు పొలాలలో పిట్టలు రాకుండా, పొలాలలో ఎలాంటి కీటకాలు దూరకుండా అడ్డుకట్టుకోవడానికి తప్ప మహిళలు కట్టుకునే విధంగా పంపిణీ చేయలేదని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొంత సమయం తీసుకున్న కానీ మహిళలకు నాణ్యమైన చీరలు అందజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల మహిళలు, పంచాయతీ కార్యదర్శి రాజ్ మాజీ కోఆప్షన్ నెంబర్ సయ్యద్ సమీర్, ఆకుల శ్రీకాంత్, సర్దన అనిల్, రాచపల్లి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## అకాల మరణం చెందిన గ్రామపంచాయతీ కార్మికుని కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్



కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 22/అక్షరం న్యూస్:
జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ (పారిశుద్ధ్య) కార్మికుడు దొగ్గల లచ్చయ్య అనారోగ్యంతో మృతి చెందాడు.అకాల మరణం చెందిన లచ్చయ్య కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి తన వంతు సహాయంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గిరవేన శ్రీనివాస్ యాదవ్ లచ్చయ్య కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కోరపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు దొగ్గల భాస్కర్, ఏక్ లింగయ్య, పుల్లూరి రాములు, పుల్లూరి లింగయ్య ,ఇల్లందుల చందు, ఇంజం అంకుస్,అంకుష్ రాజు, రాజయ్య , వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థ సత్తుపల్లి హాస్పిటల్ ను ఏ గ్రేడ్ గా అప్ గ్రేడ్ చేయాలి ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / నవంబర్ 22 / అక్షరం న్యూస్ -:
లిసింగరేణి సంస్థ సత్తుపల్లి హాస్పిటల్ ను ఏ గ్రేడ్ గా అప్ గ్రేడ్ చేయాలని కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ మెయిన్ హాస్పిటల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ శ్రీ కిరణ్ రాజ్ ను కలిసి సత్తుపల్లి ఉత్పత్తి ఉత్పాదకతలో ముందు వరుసలో ఉన్నందున 1100 మంది ఉద్యోగులు, 2500 మంది కాంట్రాక్ట్ కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యులు ఓసి ప్రభావిత ప్రాంతాల 12 గ్రామాలు వారికి సంబంధించిన ఆరోగ్య అవసరాలు ఉన్నందున సత్తుపల్లి ఏరియాలో ఉన్న హాస్పిటల్ ను ఏ గ్రేడ్ గా అప్ గ్రేడ్ చేస్తూ హాస్పిటల్ నందు మౌలికవసతులతో పాటు, ఎక్విప్మెంట్ మరియు మెడికల్ పరికరాలు, డాక్టర్లను మరియు మెడికల్ సిబ్బందిని త్వరతిగతిన ఏర్పాటు చేయాలని ఐఎన్టియుసి ట్రేడ్ యూనియన్ ద్వారా సీఎంఓ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. వారు దీనికి స్పందించి పై అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అలాగే ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కారమయె విధంగా చూస్తామని రజాక్ తెలియజేశారు.

## తన సొంత గూటికి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వెళ్తున్నాడా

- కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు నియోజకవర్గం లో జోరుగా ప్రచారం?
- నియోజకవర్గంలో గ్రామస్థాయి నుండి చర్చించుకుంటున్న రెండు పార్టీల నాయకులు? కార్యకర్తలు?
- నియోజకవర్గం లో మారనున్న రాజకీయ సమీకరణలు?



కరీంనగర్/హుజురాబాద్/నవంబర్ 22/అక్షరం న్యూస్:
హుజురాబాద్ నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రంలోనే ప్రత్యేకంగా గుర్తింపు తెచ్చుకున్న నియోజకవర్గం గతంలో ముద్దసాని దామోదర్ రెడ్డి రెండుసార్లు ఉమ్మడి రాష్ట్రంలో రాష్ట్ర మంత్రిగా, రెండు దశాబ్దాల పాటు ఎమ్మెల్యేగా పనిచేశారు. ముద్దసాని తర్వాత తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2004లో ఈటల రాజేందర్ మొట్టమొదటిసారి ఎమ్మెల్యేగా గెలుపొంది. తెలంగాణ రాష్ట్రం లో రెండుసార్లు మంత్రిగా, ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు.ఇలా హుజురాబాద్ నియోజకవర్గం ప్రత్యేకతను చాటుకుంది. 2023 సంవత్సరంలో జరిగిన సాధారణ శాసనసభ ఎన్నికల్లో, సిట్టింగ్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రణవ్ పై బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన పాడి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందారు. గెలిచిన రోజు నుండి ప్రజల సంక్షేమ లక్ష్యంగా పనిచేస్తున్న కౌశిక్ రెడ్డి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ తోనే సాధ్యమవుతుందన్న ఆలోచనతో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తన సహచరులు చర్చించుకుంటున్నారు. పాడి కౌశిక్ రెడ్డి తన రాజకీయ జీవితం కాంగ్రెస్ పార్టీ తోనే మొదలయ్యింది. బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి చేరితే తన సొంత గూటికి తను చేరినట్లే అని పలువురు తన సహచరులు చర్చించుకుంటున్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరాలంటే రాష్ట్ర ప్రభుత్వం లో భాగస్వామ్యం అయితేనే నియోజకవర్గం అభివృద్ధి, నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నెరవేర్చవచ్చు అని ఎమ్మెల్యే ఆలోచిస్తున్నట్లు తన అనుచరులు చర్చించుకుంటున్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లో రాజకీయ సమీకరణలు పూర్తిస్థాయిలో మారనున్నట్లు పలువురు మేధావులు, రాజకీయ విశ్లేషకులు వివిధ పార్టీల నాయకులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గం లో ఎలాంటి మార్పు జరగబోతుందో అని ప్రజలు ఎదురుచూస్తున్నారు.

## పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ రెండవసారి ఎంపికయ్యారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి కే సి వేణుగోపాల్ గోపాల్ ఈ మేరకు శనివారం రాత్రి బాగా పొద్దు పోయాక జాబితా విడుదల చేశారు. తెలంగాణలోని అన్ని జిల్లాలకు కొత్త అధ్యక్షులను నియమిస్తూ జాబితా వెల్లడించారు. గత నెలలో జిల్లాల అధ్యక్షులకు ప్రజాస్వామ్య పద్ధతిలో నామినేషన్లు స్వీకరించారు. నామినేషన్ వేసిన అభ్యర్థులను పార్టీ అధిష్టానం సరైన అభ్యర్థులను ఖరారు చేసింది. ఎక్కువగా శాసనసభ్యులకు అవకాశం ఇచ్చింది. కాగా కాంగ్రెస్ పార్టీ అవసాన దశలో ఉన్నప్పుడు 2021 లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మక్కాన్సింగ్ ను నియమించారు. ఆ తర్వాత ఆయన ఎన్నికల వరకు కాంగ్రెస్ పార్టీని జిల్లావ్యాప్తంగా బలోపేతం చేసి జిల్లాలో మూడు నియోజకవర్గాల్లో విజయం సాధించడానికి కృషి చేశారు. స్వయంగా ఆయన కూడా రామగుండం నియోజకవర్గంలో పోలైన ఓట్లలో దాదాపు 60% మెజారిటీతో గెలుపొందారు. ఆ తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లోనూ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీ విజయం కోసం కృషి చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆయన సేవలను గుర్తించి రెండోసారి పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా నియమించింది. ఈ మేరకు అనేకమంది నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. సమర్థవంతమైన నాయకత్వానికి మంచి పదవి లభించిందని ఆయన హయాంలో జిల్లా పరిషత్ మండల మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధిస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు అసిఫ్ పాషా, కొలను వెంకటరెడ్డి, ఎండి రహీం, భేంద్రం రాజిరెడ్డి, వేముల కృష్ణయ్య భరత్ గౌడ్ కిషన్ రెడ్డి అబ్బాస్ అనుమ భద్రయ్య తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## బీటీ రోడ్డు పనులు ప్రారంభం



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్ 22/ అక్షరంన్యూస్:
ఆజమాబాద్ గండివేట్ మ ధ్య రూ1:49 కోట్ల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణపనులు శనివారంప్రారంభమయ్యా యి అటవీశాఖ అనుమతుల జాప్యం వల్ల ఎన్నో ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న రోడ్డు ని ర్మాణ పనులుఎట్టకేలకు స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు తీవ్ర కృషి వల్ల ప్రా రంభం అవడంతో వివిధ గ్రామాల ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు

బీటీ రోడ్డు పనులు ప్రారంభం

## కొత్తగూడెం ఏరియా స్టోర్స్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వెంకటరమణను సన్మానించిన కొత్తగూడెం సింగరేణి బిసి ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్





భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / నవంబర్ 22/ అక్షరం న్యూస్ –

కొత్తగూడెం ఏరియా స్టోర్స్ కి అర్ జి 2 ఏరియా నుండి బదిలీపై వచ్చిన బీసీ అధికారి వెంకటరమణ నీ సింగరేణి బిసి%ఒ% ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ బ్రాంచ్ కార్యదర్శి సకినాల సమ్మయ్య ఆధ్వర్యం లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి ఆహ్వానం పలికారు. అనంతరం శాలువ కప్పి ఘనంగా సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి మాట్లాడుతూ సింగరేణిలో బిసి %ఒ% ఓబీసీ ఉద్యోగుల శాతం అధికంగా ఉన్నారు అని అన్నారు. కానీ వారికి ఆర్ఓఆర్ పద్ధతిలో అన్యాయం జరుగుతుంది అని తెలిపారు. మరియు అందరం కలిసికట్టుగా మనకు రావాల్సిన హక్కులను సాధించుకోవడానికి అందరి మద్దతు కావాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రంలో జరిగే 42% శాతం బీసీల ఉద్యమం లో కూడా అందరం పాలుపంచుకొని బీసీల ఐక్యతను చాటి 42% సంధించుకోవడంలో సింగరేణి బిసి ఉద్యోగులు కూడా ముందుండి పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి సందబోయిన శ్రీనివాస్, ఎస్.నాగేశ్వరరావు, రాజాలపూడి సాంబమూర్తి, కమల్, కూసన నరేందర్, వేముల నరేష్, వినయ్,సుబ్రమణ్యం, పడాల కృష్ణ, అవినాష్, రాజేష్, ఉదయ్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కళ నెరవేరుతుంద ఎమ్మెల్యే





ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 22(అక్షరం న్యూస్)

ఓదెల ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేసుకున్న క్యాతం అనుశ్రీ గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే చింతకుంట విజయరామరాజు ఈ సందర్భంగా గృహప్రవేశానికి వచ్చిన ఎమ్మెల్యేకు ఘనంగా శాలువతో సన్మానం చేసిన అనుశ్రీ దంపతులు అనంతరం రివన్ కట్ చేసి గృహప్రవేశం చేపించిన ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ

ఇచ్చిన మాట నెరవేర్చే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. మాది అని క్యాతం అనుశ్రీ – సంతోష్ దంపతులు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రభుత్వం నుంచి కేటాయించిన ?5 లక్షల ఆర్థిక సహాయంతో తమ ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకున్నారు. ఆ నివాసానికి శనివారం రోజున కొత్త ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్యతిథిగా పాల్గొని గృహ ప్రవేశం చేసినందుకు చాలా ఆనందంగా ఉందని అదేవిధంగా కుటుంబానికి శుభాకాంక్షలు అన్నారు

ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కళ నెరవేరుతుందని పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్యమని అన్నారు. గత పాలకులు డబల్ బెడ్ రూమ్ అని చెప్పి ఒక్క ఇల్లు కూడా పేదలకు మంజూరు చేయకుండా పబ్బం గడిపారని విమర్శించారు. కానీ ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున స్వామి ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మాజీ ఎంపీటీసీ బోడ కుంటి చిన్నస్వామి డాక్టర్ వెంకటేష్ తీర్థాల వీరన్న క్యాతం వెంకన్న తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చెక్ డ్యామ్ పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 22(అక్షరం న్యూస్)

శుక్రవారం రాత్రి ఇసుక మాఫియా చేతిలో ధ్వంసమైన గుంపుల చెక్ డ్యామ్ ను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూకేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం భూగర్భ జలాలను పెంచాలనే ఆలోచనతోనే మానేరు నదిపై దాదాపుగా 23 చెక్ డ్యామ్ల నిర్మాణం చేయడం జరిగిందని ఇక్కడ గుంపుల చెంబునిపల్లె గ్రామాల మధ్యలో చెక్ డ్యామ్ నిర్మాణం చేయడం మూలాన చుట్టుపక్కల గ్రామాల అందరి ప్రజలకు కూడా సాగునీటికి ఎటువంటి కొరత లేకుండా రైతులందరూ కూడా పొలాలు పండించుకోవడం జరుగుతా ఉంది. కానీ ఈరోజు ఇక్కడ ఈ చెక్ డ్యామ్ను కొంతమంది దురుద్దేశంతోని మరి పేల్చి వేసినట్టుగా కనబడతా ఉంది. ఇది పూర్తిగా ఇసుక మాఫియాకు సంబంధించినటువంటి వ్యక్తులే ఇటువంటి దుర్మార్గమైనటువంటి పని చేసినట్టుగా కనబడుతా ఉంది. అని అన్నారు మరి ఈ విషయంలో మరి ప్రభుత్వం తప్పకుండా దీని మీద చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. మరి ఎవరు చేశారు ఈ పని? ఎందుకు చేశారు ఈ పని? వేలాది మందికి ఉపయోగపడేటువంటి ఈ చెక్ డ్యామ్ కేవలం కొంతమంది స్వార్థపరుల యొక్క ఆలోచన మేరకు ఇసుకను తవ్వుకోవాలనే ఆలోచనతోనే ఈ చెక్ డ్యామ్ మరి పేల్చివేయడం జరిగింది అని చెప్పి స్థానిక ప్రజలందరూ కూడా ఎంతో దుఃఖంతో ఈ విషయం చెప్పడం జరుగుతా ఉంది. మరి ఇప్పటికైనా ఈ ప్రభుత్వం తప్పకుండా ఇటువంటి దుర్మార్గమైన పని చేసినటువంటి వ్యక్తులను పట్టుకొని తగిన శిక్ష వేయాలి. అట్లాగే ఈ చెక్ డ్యామ్ ఏదైతే మరి కూల్చివేయబడ్డదో పేల్చివేయబడ్డదో దాన్ని వెంటనే తిరిగి పునర్నిర్మించాలని అన్నారు మరి ప్రజల యొక్క కోరిక. మరి ప్రజల కోరికను అనుసరించి ప్రభుత్వం వెంటనే దీన్ని పునర్నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోయూత్ మండలం అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ మాజీ సర్పంచ్ సంపత్, సదారెడ్డి, గోవిందుల ఎల్లస్వామి, చర్లపల్లి సురేష్ గౌడ్,ఉప్పుల శ్రీనివాస్,పర్శరాములు,మద్రిపల్లి కుమార్,బుచ్చయ్య,లింగయ్య,గంధం శ్రీనివాస్ ,గణేష ్,శివ ,వెంకన్న,అశోక్,అజయ్,ఇట్యాల శ్రీనివాస్,సంపత్ తదితరులు వున్నారు

## కార్మిక సంఘాలు,ప్రతిపక్షాల అభ్యంతరాలు బేఖాతర్

- 29 కార్మిక చట్టాల్ని రద్దు చేసిన మోడీ సర్కార్
- కార్పొరేట్లకు ఊడిగం చేసేలా 4 లేబర్ కోడ్స్
- షతీవ్రంగా వ్యతిరేకిస్తున్న కార్మిక సంఘాలు



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 22 అక్షరం న్యూస్:

సిఐటియు అద్వర్యమంలో ఆర్ జి– 3 లోనీ ఓసిపి–2 లో నల్ల బ్యాడ్జీలు ధరించి కార్మికులతో కేంద్ర బీజేపీ ప్రభుత్వ విధానాలకు నిరసనగా నిరసన తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు ఆర్ జి–3 బ్రాంచ్ ఏరియా కమిటీ కార్యదర్శి దొమ్మటి కొమరయ్య మాట్లాడుతూ,

దేశ కార్మిక వర్గం సుదీర్ఘకాలం అనేక త్యాగాలు,ఆందోళనలు,పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలు కాలగర్భంలో కలిసి పోయాయని, ఐదేండ్లుగా ఈ చట్టాలను నిర్వీర్యం చేయాలని చూస్తున్న మోడీ ప్రభుత్వం అప్పటి నుంచి కార్మికుల ఆగ్రహజ్వాలలకు భయపడుతూ, వెనకడుగు వేస్తూ వచ్చిందనీ ఆయన అన్నారు. అదేవిధంగా బీహార్‌లో ఎన్డీఏ కూటమికి అత్యధిక మెజారిటీ రావడంతో కేంద్రంలో కార్పొరేట్ అనుకూల విధానాల అమలు వేగవంతమైందనీ,దానిలో భాగంగానే 29 కార్మిక చట్టాలను రద్దు చేసి,వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను అమల్లోకి తెస్తూ, శుక్రవారం కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. తక్షణం ఈ కోడ్‌లు అమల్లోకి వస్తాయని ప్రకటించిందనీ,వేతనాల కోడ్ (2019),పారిశ్రామిక సంబంధాల కోడ్ (2020),సామాజిక భద్రతా కోడ్ (2020),వృత్తిపరమైన భద్రత,ఆరోగ్యం,పని పరిస్థితుల కోడ్ (2020)లు ఇక అమల్లోకి వచ్చాయని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది అన్నారు. అలగే కార్మికులను కట్టుబానిసలుగా చేసే చర్య,యజమానులకు శ్రమదోపిడి చేసుకోవడానికి చట్టబద్ధత కల్పించడం తప్ప వేరేలేదనీ, పనిగంటలు పెరుగుతాయి,సమ్మెహక్కు పోతుందని, కార్మిక సంఘాలు నిర్వీర్యం అవుతాయని, ఉద్యోగభాద్రత ఉండదనీ , కార్మికులకు రక్షణ కవచంగా ఉన్న చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్స్ తెచ్చిన కేంద్ర మోదీ ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురికావలసి వస్తుందనీ,వెంటనే లేబర్ కోడ్స్ రద్దు చేసి చట్టాలను కొనసాగించాలని సిఐటియు పక్షాన డిమాండ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమములో ఆర్ జి– 3 ఏరియా సిఐటియు నాయకులు ఎం వెంకటేశ్వర్లు, ఆసరీ మహేష్,ఎన్ రమణా రెడ్డి, జి మీనయ్య, ఆర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యంతో చదవాలి పోత్కపల్లి ఎస్సై దికొండ రమేష్



ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 22(అక్షరం న్యూస్)

పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గలకొలనూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాల విద్యార్థినీ– విద్యార్థులకు డ్రగ్స్ మత్తు పానీయాల పై అవగాహన సదస్సు కార్యక్రమం పోత్కపల్లి పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించారుఈసందర్భంగా ఎస్సై ది కొండ రమేష్ మాట్లాడుతూ చదువు చెప్పిన గురువులకు కన్న తల్లిదండ్రులకు మనం పుట్టి పెరిగిన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని,విద్యార్థులు చిన్న విషయాలకు ఆవేద నకు గురికాకూడదని మంచి ఆలోచనతో చదువుకోవాలని అన్నారు

18 సంవత్సరాలు నిండని అమ్మాయిలకు వివాహం చేస్తే దాని బాల్యవివాహం అంటారు. అలాంటి వాటిని ప్రభుత్వం నిషేధించింది ఎక్కడైనా బాలవివాహము జరుగుతున్నట్టుగా తెలిస్తే పోలీస్ లకి తెలపాలి. విద్యార్థులు అవసరం మేరకు మాత్రమే మొబైల్ ఫోన్ ని వాడాలి. విద్యార్థులు క్రమశిక్షణ,మంచి ప్రవర్తన కలిగి ఉండాలి. ఉపాధ్యాయులతో తోటి విద్యార్థులతో క్రమశిక్షణతో మంచిగా ఉండాలి. లక్ష్యాన్ని నిర్ణయించుకొని ఆ లక్ష్యాన్ని సాధించే దిశలో మంచి ప్రయత్నం చేయాలి. భవిష్యత్తు ప్రణాళికతో చదువుకోవాలి. విద్యార్థులకు ఉపాధ్యాయులు భవిష్యత్తు బాటలాగా ఉంటారు కాబట్టి ఉపాధ్యాయులు మందలించిన అది విద్యార్థులకు మంచి విద్యను బోధించడానికి అని గుర్తించాలి. ప్రతి విద్యార్థి భవిష్యత్తులో సమాజంలో మంచి పౌరుడిగా ఉండడానికి కృషి చేయాలి. విద్యార్థులు క్రమశిక్షణతో మంచిగా చదువుకోవాలని చదువుతో పాటు సమానంగా క్రీడల్లో పాల్గొనాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. మైనర్ డ్రైవింగ్ చేయరాదు హెల్మెట్ ధరించే డ్రైవింగ్ చేయాలి. గంజాయి, మత్తు పదార్థాలకు గుట్కాల మద్యపానియాల అలవాట్లకు దూరంగా ఉండాలి అమ్మాయిలు మహిళలు పట్ల గౌరవం కలిగి ఉండాలి. ఈవ్ టీజింగ్ రాగింగ్ వంటి వాటి జోలికి వెళ్ళకూడదు తల్లిదండ్రులను గురువులను ఉపాధ్యాయులను గౌరవించాలి ఉన్నత లక్ష్యాన్ని పెట్టుకొని మంచిగా చదువుతూ ముందుకు సాగాలి అని సూచించారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్.ఏసుదాసు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## రైతన్నలకు సాగునీరందించడమే ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే



ఓదెల పెద్దపల్లి నవంబర్ 22(అక్షరం న్యూస్)

ఓదెల మండలం మడక గ్రామంలో 42 ఆర్ కెనాల్ నుండి పోత్కపల్లి పరిసర ప్రాంతాలకు సాగు నీరందించడానికి వెసులుబాటు కల్పిస్తూ పోత్కపల్లి గ్రామ ఊర చెరువులోకి సాగునీరు వెళ్ళడానికి రైతుల సహకారంతో పొలంలో నుండి కాల్వతీసే పనులు రైతులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించిన చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని రైతన్నలకు సాగునీరందించడమే మా లక్ష్యం అని అన్నారు. గత ప్రభుత్వం రైతన్నలకు సాగు నీరందించకుండా ఇబ్బందులకు గురి చేసిందని అదేవిధంగా ఎంతో కష్టంతో ఆరుగాలం పండించిన పంటను అమ్ముకునేందుకు కొనుగోలు కేంద్రాలకు రైతన్నలు వెళ్తే అక్కడ కూడా తరుగు పేరిట వడ్ల కటింగ్ పెట్టి రైతుల నడ్డి విరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక వడ్ల కటింగ్ లేకుండా చేసి రైతన్నలకు అండగా నిలిచామని గుర్తు చేశారు. కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వం అని మన ప్రజా ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. రైతుకు సాగునీరందించే విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. కాలువ తీత పనులకు సహకరిస్తున్న రైతులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆకుల మహేందర్ అంకం రమేష్ తో పాటు వంగ శ్రీనివాస్ యాదవ్ రైతులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్గాంలో లేబర్ కోడ్‌ల అమలు నోటిఫికేషన్ కాపీల దగ్ధం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

కేంద్ర%శీ%లోని మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్ లను అమలు చేయాలని విడుదల చేసిన నోటిఫికేషన్ వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిఐటియు అంతర్గాం మండల కమిటీ ఆధ్వర్యంలో నోటిఫికేషన్ కాపీని తగలబెట్టారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ ఆడారి నర్సింగరావు మాట్లాడుతూ కేంద్రంలోని మోడి ప్రభుత్వం యజమానులకు కనుకూలంగాకార్మికులను కట్టు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేయడానికి సిద్ధమైంది లేబర్ కోడ్స్ అమల్లోకి వస్తే కార్మికుడు సంఘం పెట్టుకొనే హక్కు సమ్మె వేసే హక్కు సామాజిక భద్రతకు కోల్పోతారని అన్నారు కార్మికులు పోరాట సాధించుకున్న ఆయనకు చట్టాల్ని తప్పించుకోవాలని అందుకు కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆ డారి నర్సింగరావు, తమ్మిన వేణి శంకర్, పెంద్రు మల్లారెడ్డి, పసుల భీమయ్య, జీడికంటి ఓదెలు, ధరణి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఫతేషాపూర్‌లోమహిళా భవనానికి శంకుస్థాపన



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )నవంబర్ 22 :

మండలంలోని ఫతేషాపూర్ గ్రామంలో మహిళా భవనంకు శంకుస్థాపన చేశారు. శనివారం గ్రామంలో స్థానిక కాంగ్రేస్ నాయకులతో కలిసి జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భవన నిర్మాణానికి కొబ్బరికాయలు కొ ట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ జనగామ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీశ్ చందర్రెడ్డి, జిల్లా నాయకులు గొట్టం భాస్కర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ షబ్బీర్ మియా. గ్రామ మాజీ సర్పంచులు మహమ్మద్ హయత్. అలీ. గాజులపాటి నేతాజీ, నిడిగొండ సొసైటీ డైరెక్టర్ గొట్టం కరుణాకర్ రెడ్డి, గ్రామస్థులు గాజుల అనిల్, గ్రామ శాఖ అధ్యక్షులు గాజుల పాటి వీరోజి. ఇబ్రహీంపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు పోకల శ్రీనివాస్, దాసరి యాదగిరి, గడ్డం భాస్కర్, సురేష్, మహిళా సంఘాలు. గ్రామ సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ఓసిపి 2 నూతన ప్రాజెక్ట్ అధికారిని ఘనంగా సన్మానం చేసిన మైనింగ్ స్టాఫ్

- రక్షణతో కూడిన ఉత్పత్తి సూపర్వైజర్ల బాధ్యత కీలకం
- జంగీటి రాజశేఖర్



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 22 అక్షరం న్యూస్:

ఓసిపి%-%2 నూతన ప్రాజెక్ట్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన జంగీటి రాజశేఖర్ ని మైనింగ్ స్టాఫ్ సోదరులు గురువారం టర్కీ టవల్ మరియు పూల మొక్కతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి జంగీటి రాజశేఖర్ సూపర్వైజర్లను ఉద్దేశించి మాట్లాడుతూ, ఉత్పత్తి%-%ఉత్పాదకతకు సూపర్వైజర్లే బలమైన ఆధారం అని గనులలో రక్షణతో కూడిన ఉత్పత్తి అత్యంత ప్రాధాన్యమంటూ, యంత్రాలు పూర్తి పనిగంటలు పనిచేయేలా ముందుగా ప్రణాళికలు సిద్ధం చేసి పర్యవేక్షణ చేయాల్సింది సూపర్వైజర్లే అని అన్నారు. గనిలో ప్రతి విభాగం సమన్వయంతో పనిచేస్తేనే ఉత్తమ ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మేనేజర్ ఆవుల సంపత్ కుమార్, మైనింగ్ స్టాఫ్ సోదరులు బత్తుల రమేష్, పెద్దపల్లి రామచందర్, కనకం రాజ్ కుమార్, మహేక్ష్, వెంకటేశం, శ్రీనివాస్, కుమారస్వామి, సత్యనారాయణ, ఆదాం, వంశి, తాహెరూ, కొమ్ము రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ పోటీలకు ఎంపిక



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 22/అక్షరం న్యూస్ :-

గత నెల 23న ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్జీఎఫ్ఐ అండర్ 14 మరియు అండర్ 17 ఎంపిక క్రీడోత్సవాలు మహబూబాబాద్ జూనియర్ కళాశాల క్రీడా మైదానం నందు, నిర్వహించగా అత్యంత ప్రతిభ కనబరిచిన జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్ విద్యార్థులు రుచిత అండర్ 17 ఇయర్స్ విభాగంలో మరియు అండర్ 14 ఇయర్స్ విభాగంలో,అలినా రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బందే ల రాజు మరియు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కొమ్ము రాజేందర్లు తెలిపారు.రుచిత ఈనెల 25 మరియు 26 తేదీలలో తేదీలలో, కరీంనగర్ జిల్లాలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ పోటీలలో ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి ప్రాతినిథ్యం వహించనున్నదని, అలాగే అలినా ఈనెల 28 మరియు 29 తేదీలలో మేడ్చల్ జిల్లాలోని కండ్లకోయలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొన్నట్టు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు గంగుల శ్రీనివాస్,మధుగిరి సదయ్య,నరసింహారెడ్డి, మదన్మోహన్,సురేష్,గంద సిరి శ్రీనివాస్, భద్ర సింగ్,కే శ్రీనివాస్ కుమారస్వామి,సత్యనారాయణ, నాగయ్య, జ్యోతి,లక్ష్మి కుమారి,కృష్ణవేణి యాదగిరి తదితరులు అభినందించారు.

# చెక్ డ్యామ్ పేల్చివేత ఇసుక మాఫియా పనేనా!





ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 22(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని గుంపుల గ్రామ శివారులో

గత బిఆర్ఎస్ ప్రభుత్వం దాదాపు 23 కోట్లతో 2021 నుండి 2023 వరకు నిర్మాణం పూర్తి చేశారు ఇందులో మొత్తం 25 ప్యానెల్ నిర్మాణం చేశారు ఇప్పుడు ప్రస్తుతానికి మూడు ప్యానల్ పూర్తిగా ధ్వంసం చేసిన ఇసుక మాఫియా! గత కెసిఆర్ ప్రభుత్వం రైతులకు సాగునీరు కొరత లేకుండా చూడాలని రైతుల కళ్ళల్లో ఆనందం నింపాలని రైతులు చిరులు పండించి చింత లేకుండా బతకాలని ఉద్దేశంతో 23 కోట్లతో చెక్ డ్యామ్ నిర్మాణం చేసింది ఎప్పటికీ నిండుకుండలా ఉన్న చెక్ డ్యాం తెల్లారే సరికి ఎడారిగా మారిపోయింది అది సూచి అన్నదాతకు కన్నీరు ఆగటం లేదంటే ఇది ఎంతటి దుర్చర్యో అర్థమవుతుంది ఏకంగ చెక్ డ్యాం నీ కూల్చివేసి ప్రభుత్వానికి ఒక సవాలు వేసినట్టు అనిపిస్తుంది మరి దీని వెనుక ఉద్దేశపూర్వకమైన విషయాలు ఏముంటాయి అని అనుకోవచ్చు! దాదాపు చుట్టుపక్కల 7. వేల ఎకరాలకు నీరు అందించే చెక్ డ్యామ్ ఎందుకు కూల్చివేసినట్టు ఇసుక మాఫియా నా ! లేకుంటే వేరే ఏదైనా కారణాలు ఉన్నాయా! తేల్చాల్సి ఉంది ఈ చెక్ డ్యాము ను కూల్చి వేసిన తీరును చూస్తుంటే నాలుగు మండలాల అధికారులను పరుగులు పెట్టించారు ఓదెల కాల్వ శ్రీరాంపూర్ జమ్మికుంట ఇల్లంతకుంట మండలాల అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని. పరిశీలించారు ముఖ్యంగా ఈ సమస్య జటిలంగానే మారింది ఎందుకంటే నాలుగు మండలాల పరిధిలో కి. వచ్చే విధంగా గురి చూసి పేల్చివేసిన దుండగులు. ఇంత ప్రొఫెషనల్ గా ఈ డ్యామును కూల్చివేశారంటే దీని వెనుక ఎంత బలమైన శక్తి ఉందో తేలాల్సి ఉంది డ్యాము ను కూల్చి నాలుగు మండలాల అధికారులను పరుగులు పెట్టించిన దుండగులు ఎంతటి ప్రొఫెషనల్ కిల్లర్ ఐ ఉంటారు అని అర్థమవుతుంది దీని వెనుక ఎంత బలమైన వ్యక్తులు ఉన్నారో దీన్నిబట్టి అర్థమవుతుంది దీనిపై చర్యలు తీసుకుంటారా దుండగులను పట్టుకొని శిక్షిస్తారా అనేది ప్రశ్నార్థకమే ఎందుకంటే నాలుగు మండలాల అధికారులు ఎవరికి వారే యమునా తీరం అన్నట్టు వేవరిస్తే మాత్రం ఈ యవ్వారం నీరు కరిచే ప్రమాదం ఉంది.దీంతోటి చుట్టుపక్కల రైతులకు భారీ ప్రమాదం జరిగే అవకాశం ఉంది ఇప్పుడిప్పుడే రైతన్న పుష్కలమైన నీటి వసతులతో మంచి పంటలు పండిస్తూ ఆనందంగా గడుపుతున్న సమయంలో ఇలాంటి దుర్చర్య జరగడం బాధాకరం అందుకని అధికారులు చర్యలు తీసుకుంటారా మామ అని వదిలి పెడతారా తేరాల్సి ఉంది ఏది ఏమైనా రైతుల పట్ల వరప్రదాయిని అయిన డ్యాము పేల్చివేసి రైతులను కన్నీటి పర్వతం చేసిన ఈ దుర్మార్గులను రైతుల కన్నీటి గోస తప్పకుండా తాకుతదని రైతులు శాపనార్థాలు పెడతా ఉన్నారు పీల్చివేసిన చెక్ డ్యామ్ ను నాలుగు మండలాల అధికారులు పరిశీలిస్తున్నారు ఏ మండల పరిధికి వస్తుందో తెలవక తలలు పట్టుకుంటున్నారు వెంటనే నాలుగు మండలాల సర్వేలను పిలిపించి హద్దులు నిర్ణయించే పనులు నిమగ్నమైన అధికారులు ఆ హద్దులు తేలిన తర్వాతనే దానిపై చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉందని పలువురు అధికారులు చెబుతున్నారు

ఈ దృశ్చర్య కేవలం ఇసుక మాఫియా ద్వారానే జరిగిందని బలమైన వాదనలు వినిపిస్తున్నాయి ఇసుక అక్రమ రవాణా కోసం చెక్ డ్యామ్ పేల్చివేయడం దుర్మార్గమైన చర్యని 23 కోట్లతో ఇటీవల నిర్మించిన డ్యామ్ మూడు ఫ్యానులకు నష్టం వాటిల్లిందని దాదాపు మూడు కోట్ల నష్టం జరిగిందని అధికారులు వెల్లడించారు ఎన్నో తుపానులు విపరీతమైనటువంటి వర్షాలు కురిసి ఎల్ఎండి గేట్లు పూర్తిగా ఎత్తేసి నీటిని కిందికి వెళ్లినప్పుడు కూడా ఇది చెక్కుచెదరని డ్యాముగా ఉందని అంతటి నీటి తాకిడికి తట్టుకున్న డ్యామ్ ఇప్పుడు కేవలం నిలువ ఉన్న నీటితో ఇలా జరగడం ఏమిటో అని ఆశ్చర్య వ్యక్తం చేస్తున్నారు. డ్యాములు నీరంతా వృధాగా దివకు ప్రవహిస్తుందని వాగు నుంచి అక్రమంగా తరలించేందుకే దుండగులు ఈ చర్య పాల్పడి ఉంటారని అధికారులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు రైతుల ప్రయోజనాల కోసం నిర్మించిన ప్రభుత్వం ఆస్తిని కొందరు స్వార్థం కోసం ధ్వంసం చేయడం పై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

ఇసుక అక్రమార్కుల దుశ్చర్య

లి ప్రభుత్వ ఆస్తికి కోట్లాది రూపాయల నష్టం

ఉగ్ర చర్యగా పరిగణించిన అధికారులు గుంపుల గ్రామం వద్ద నిర్మించిన ఒక కీలకమైన చెక్ డ్యామ్‌ను ఇసుక అక్రమ రవాణా మాఫియా సభ్యులు పేల్చివేయడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.తమ అక్రమ వ్యాపారానికి అడ్డుగా ఉందన్న ఏకైక కారణంతో, సుమారు రూ,23 కోట్లకు పైగా ప్రభుత్వ వ్యయంతో,మానేరు వాగుపై నిర్మించిన ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును లక్ష్యంగా చేసుకుని ఈ దారుణానికి ఒడిగట్టారు.ఈ అమానుష ఘటన శనివారం తెల్లవారుజామున జరిగింది. చెక్ డ్యామ్ వద్ద నీరు నిల్వ ఉండడం వల్ల,వాగు నుంచి ఇసుక అక్రమ తవ్వకం మరియు రవాణాకు ఆటంకం ఏర్పడుతోందని భావించిన ఇసుక మాఫియా,ఏకంగా బాంబులను ఉపయోగించి ఈ నిర్మాణాన్ని పేల్చివేశారు. ఈ పెను దాడిలో డ్యామ్‌కు చెందిన మూడు కీలక ప్యానెల్స్ పూర్తిగా ధ్వంసమయ్యాయి. నీటిపారుదల శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం,ధ్వంసమైన ఈ మూడు ప్యానెల్స్ విలువ సుమారు రూ.3 కోట్లకు పైగా ఉంటుందని అంచనా వేశారు. ప్రజాధనంతో రైతులకు సాగు నీటి ప్రయోజనం కోసం నిర్మించిన ఒక ముఖ్యమైన ప్రాజెక్టును వ్యక్తిగత లాభాల కోసం ఇలా పేల్చివేయడం ప్రభుత్వ ఆస్తులపై జరిగిన ఉగ్ర చర్యగానే భావించాలని స్థానిక ప్రజలు,అధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.దాడికి గురైన ఈ చెక్ డ్యామ్ నిర్మాణ పనులు ఇటీవలే దాదాపుగా పూర్తయ్యాయి.అధికారులు ప్రాజెక్టును ప్రారంభోత్సవం చేయడానికి ఏర్పాట్లు చేస్తున్న తరుణంలోనే ఇసుక అక్రమార్కులు ఈ దారుణానికి పాల్పడ్డారు.ఈ ఘటన ఇసుక మాఫియా యొక్క తెగింపు మరియు చట్ట వ్యతిరేక కార్యకలాపాల తీవ్రతను తెలియజేస్తోంది. సమాచారం అందిన వెంటనే, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో పాటు పెద్దపల్లి జిల్లా పోలీసు ఉన్నతాధికారులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు.పేలుడు జరిగిన తీరు,నష్టం అంచనా మరియు ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిని గుర్తించడానికి నిపుణులతో తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇసుక మాఫియాపై కఠిన చర్యలు తీసుకుంటామని,ఎంతటివారున్నా ఉపేక్షించేది లేదని అధికారులు ప్రకటించారు





## మద్నూర్ కేంద్రంలో ఇందిరమ్మ మహిళ శక్తి చీరలు పంపిణి



మద్నూర్ /నవంబర్ 22 (అక్షరం న్యూస్ - కామారెడ్డి)

ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ మహిళ శక్తి భాగంగా చిరాలు పంపిణి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధరస్వార్ సాయిలు, తహసీల్దార్ ముజీబ్, ఎంపీడీఓ రాణి చీరాల పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. శనివారం రోజున ఎంపీడీఓ కార్యాలయం లో మహిళ గ్రూప్ సభ్యురాలుకు ప్రభుత్వం ద్వారా అందించే నాణ్యమైన చిరాలు పంపిణి చేశారు. మండల అధ్యక్షుడు ధరస్వార్ సాయిలు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రభుత్వ హయాంలో జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు ఆధ్వర్యంలో జుక్కల్ నియోజక వర్గం లో 18 ఏళ్ళు నిండిన ప్రతి మహిళలకు నాణ్యమైన చిరాలు పంపిణి చేయడం జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వం (బి. ఆర్. ఎస్) హయాంలో మహిళలకు నాణ్యత లేని చిరాలు పంపిణి చేయడం తో మహిళలు ఆ చీరాలను కట్టుకోకుండా కేవలం వ్యవసాయ పనుల కోసం ఉపయోగించడం వారి యొక్క పాలనకు నిదర్శనం అనీ తెలిపారు. ఇప్పుడు అందిస్తున్నటువంటి నాణ్యమైన చిరాలు మహిళలకు పంపిణి చేయడం తో మహిళలు హర్షం వ్యక్తం చేయడం జరుగుతుందని తెలిపారు. మండల కేంద్రం తో పాటు గ్రామాలలో కూడా ఇందిరమ్మ శక్తి చిరాలు పంపిణి చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా మహిళలకు సేవాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి మండలాల ముజీబ్ ( మద్నూర్) శరత్ (డోంగ్లీ) తహసీల్దార్లు, ఎంపీడీఓ లు రాణి, వెంకట్ నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు చౌలవార్ హన్మాండ్లు, సూసైటీ చైర్మన్ శ్రీనివాస్ పటేల్, మీర్జాపూర్ ఆలయ కమిటీ చైర్మన్ రామ్ పటేల్, సంతోష్ మేస్త్రి, కొండా గంగాధర్, మండల మాజీ అధ్యక్షుడు వాటనల్ వార్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లిలో 45 లక్షల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు

- కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం..
- ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు ఇళ్ల మంజూరు..
- నూతన మహిళా సంఘ భవనానికి శ్రీకారం..



పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు గారు..

పెద్దపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో రూ. 45 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు మరియు నూతన మహిళా సంఘ భవనం ప్రారంభోత్సవం చేసి గ్రామంలో ఎంపికైన ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి నిర్మాణ పనుల కోసం స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ చేసిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు గారు..ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు గారు మాట్లాడుతూ..పెద్దపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు అడుగులు వేస్తూ దశలవారీగా ప్రగతిలోకి తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు. కొత్తపల్లి గ్రామంలో ఈరోజటి వరకు ?67 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదల సొంతింటి కళ నెరవేరుతుందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మ

# అనుమతులు లేకుండా మట్టి తరలిస్తే చర్యలు తప్పవు



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )నవంబర్ 22 :

పర్మిషన్ లేకుండా మట్టి అక్రమ రవాణా చేయకూడదని ఇట్టి విషయంపై మైనింగ్, రెవెన్యూ, పోలీసు అధికారులు సంయుక్తంగా పర్యవేక్షణ చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహాశీల్దార్ ఫణికిషోర్, మైవింగ్ రాయల్టీ అధికారి అనిత, ఎస్ఐ డి.నరేష్ లు తెలిపారు. శనివారం రఘునాథపల్లి మండలం అశ్వరావుపల్లి గ్రామంలో ఆకర్మంగా మట్టి.. తరలించారనే సంఘటనపై స్థానిక అధికారులతో కలిసి వారు అట్టి స్థలాన్ని పరిశీలించారు. ఇటీవల అశ్వరావు పల్లి గ్రామానికి సంబంధించిన కొందరు ఇందిరమ్మ లబ్దిదారులు వారి అవసరాలకు అక్కడి నుంచి మట్టిని వాడుకున్నట్లుగా తెలిపింది. అలాగే గోవర్ధనగిరి నుండి చర్లతండకు వరకు బీటీ రోడ్డు నిర్మిస్తున్నందున అట్టి రోడ్డు కొరకు మట్టి అవసరం మేరకు సంబంధిత వా వానాలు అక్కడికి వెళ్ళగా తమకు వచ్చిన సమాచారం మేరకు అక్కడికి వెళ్లి ఆపి పర్మిషన్ తీసుకున్న తర్వాతనే మట్టి తీసుకోవాల్సిందని వారికి సూచించినట్లు తెలిపారు. మండలంలో ఎవరు కూడా పర్మిషన్ లేకుండా మట్టి అక్రమ రవాణా చేయకూడదని ఇట్టి విషయంపై మైనింగ్, రెవెన్యూ, పోలీసు అధికారులు సంయుక్తంగా పర్యవేక్షణ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శ్రీనివాస్, డిపిఓ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 22/అక్షరం న్యూస్ :–

కేసముద్రం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే కొనుగోలు కేంద్రాలను మహమూద్ పట్నం, కేసముద్రం,కల్వల గ్రామాలలో ప్రారంభించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులందరూ తేమశాతం తక్కువగా ఉన్నటువంటి వరి ధాన్యాన్ని తీసుకొని వచ్చి మద్దతు ధరను పొందాలని కోరినారు అదేవిధంగా కల్వల గ్రామంలో వ్యవసాయ శాఖ రూపొందించిన పంటల నమోదు మరియు ఎరువుల కార్డులను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ డికొండ వెంకన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ గంటా సంజీవరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి, వ్యవసాయ అధికారి వెంకన్న, సొసైటీ డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వం నాలుగు కార్మిక వ్యతిరేక కోడలను రద్దు చేయాలి

- ఏ వెంకన్న, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర సహాయ కార్యదర్శి



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 22 అక్షరం న్యూస్:

మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడులను తక్షణమే అమలు చేయాలని ప్రకటనను మరియు కేంద్ర నియమాలు ఇంకా నోటిపై చేయబడని కోడులను వారం రోజుల్లో అమలు చేయాలని ప్రకటనను భారత కార్మిక సంఘాల సమాఖ్య తీవ్రంగా ఖండిస్తోందన్నారునాలుగు లేబర్ కోడుల ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్ జీ 3. డివిజన్ పరిధిలో వివిధ డిపార్ట్మెంట్లలో 4.లేబర్ కోడ్ ఆర్డర్ కాపీలను ఐ ఎఫ్ టీ యు ఆధ్వర్యంలో తగలబెట్టి నిరసన తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ వెంకన్న మాట్లాడుతూ బీహార్ ఎన్నికల పర్యవసరంగా వచ్చిన విజయాన్ని అడ్డుపెట్టుకొని ప్రభుత్వం ఈ ప్రకటన చేసిందని 80 కోట్ల మంది ప్రజలు ఐదు కిలోల ఉచిత రేషన్ పై ఆధారపడడం కొన్ని వేల రూపాయల నగదు బదిలీలకు స్పందించే ప్రజలు దయనీయమైన లేమి వంటి వాస్తవాలను కూడా ప్రభుత్వం విస్మరిస్తుందన్నారు కార్మిక వ్యతిరేక మార్పులను అత్యధిక మెజార్టీ ట్రేడ్ యూనియన్లు పూర్తిగా వ్యతిరేకించాయని సంప్రదింపుల కోసం కోడు యూనియన్లను చేసిన విజ్ఞప్తులను కేంద్రం పట్టించుకోలేదన్నారు ఈ కోడలను వ్యతిరేకిస్తున్నందున అనేక రాష్ట్ర ప్రభుత్వాలు ఇంకా నిబంధనలు రూపొందించలేదని అయినప్పటికీ ప్రభుత్వం ఈ ప్రకటన చేసిందన్నారు కార్మిక వర్గానికి అనుకూలంగా ఉండే ఏ వాదనను కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. దేశంలో అత్యధిక శాతం శ్రామిక శక్తి అసంఘటిత రంగంలో ఉందని మరియు దేశంలోని అధిక శాతం ఉద్యోగాలు తాత్కాలికమైనవి తక్కువ మంది మాత్రమే కనీస వేతనాలు లేదా ఈఎస్ఐ పిఎఫ్ వంటి ప్రయోజనాలు పొందుతున్నారు అని అన్నారు వారికి చట్టపరమైన హెూదా ఉంది ఈ కోడల ప్రకటన ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు ఇప్పటివరకు కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కూడా ఉల్లంఘించే వాతావరణాన్ని సృష్టిస్తుందన్నారు యూనియన్ గా ఏర్పడటానికి మరియు పోరాటానికి కష్టపడి సాధించుకున్న హక్కులను ఈ కోడులా దాడి చేశాయని మరియు కార్మికులపై కార్పోరేట్ దాడికి మరింత ఊతమిస్తాయి అన్నారు ఉద్యోగాలలో తీసుకోవడం తీసివేయడం నిరవధిక పని గంటలు ప్రజాస్వామ్య హక్కులపై ఆంక్షలు విధించడం కోసం కార్పొరేట్ లో చాలాకాలంగా ఒత్తిడి చేస్తున్నాయి అన్నారు. మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, నాలుగు లేబర్ కోడుల రద్దుకై అన్ని కార్మిక సంఘాలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి రమేష్, పి రాజనర్స్, జి నర్సయ్య ,ఎం ఓదేలు, ఎన్ శ్రీనివాస్, ఏ అజయ్, రాజన్న, శ్రావణ్, మోహన్ ,నాగరాజు, సంజీవ్, సదయ్య, రమేష్, రాంబాబు, సత్తయ్య, లక్ష్మి, అనిల్ ,కనక లక్ష్మి ,సరోజన, శాంత, భాగ్య, పద్మ. తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడులను తక్షణమే రద్దు చేయాలి

- జల్లే జయరాజు సిఐటీయు మండల కార్యదర్శి.




మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 22/అక్షరం న్యూస్ :–సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ సెంటర్లో సిఐటియు ఆధ్వర్యంలో బీజేపీ మోడీ కార్మిక వ్యతిరేక విధానాల పై నిరసన కార్యక్రమం నిర్వహించినారు.ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గం సుదీర్ఘ కాలం పాటు అనేక త్యాగాలు ఆందోళన పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తూ 8 గంటల పని దినాన్ని 12 గంటలు పెంచి 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగ చేసి కార్మిక వర్గాన్ని కట్టుబానిసలుగా మార్చే విధంగా పూనుకుందని అన్నారు. ఈ లేబర్ కోడ్ లు అమలు వల్ల అసంఘటిత రంగ కార్మికులకు చట్ట పరిధిలో లభించే హక్కులు హరించబడతాయి అలాగే లేబర్ కోడులలో వేతనాలు అనే పదానికి కొత్త నిర్వచనం ఇచ్చారు బోనస్ ఇంటి అద్దె అలవెన్స్ రవాణా వైద్యం కమిషన్ మొదలైన ప్రయోజనాలను వేతనాల నిర్వచనం నుంచి మినహాయించారు. దానితో పాటు మొత్తం వేతనంలో ఈ మినహాయింపులు 50 శాతం దాటదని శరత్ విధించారు. గ్రాటివిటీ రిట్రెన్మెంట్ట్ పరిహారాన్ని దీనిలో చేర్చలేదని వాపోయారు. ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టాల ద్వారా కార్మికులకు లభిస్తున్న రక్షణ హక్కులు కేంద్రం అమలులోకి తెచ్చి హరించుకపోతే ఉద్యోగం భద్రత కరువవుతుంది కార్మికులు సమ్మె చేయాలంటే 60 రోజులు ముందుగా నోటీసు ఇవ్వాలి. మహిళలు అసంఘటిత రంగంలో పని చేసే కార్మికుల నిర్దిష్ట అవసరాలను పట్టించుకునే. క్లాజు లు ఏవీ లేబర్ కోడులలో లేవు చిన్న చిన్న సంస్థలలో పనిచేసే వారికి సంబంధించి ప్రత్యేకంగా ఎలాంటి రక్షణ చర్యలు సిఫార్సు చేయలేదు పని ప్రదేశంలో మహిళలు ఎదుర్కొంటున్న లింగ వివక్ష అసమానతలు వివరించేందుకు లేబర్ కోడు లలో ఎలాంటి చర్యలు లేవు అసంఘటిత రంగంలో పనిచేసే మహిళలకు ప్రసూతి ప్రయోజనాలు అందే పరిస్థితి లేవు కాబట్టి కేంద్ర ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలతో కార్మిక వర్గానికి నష్టం చేకూర్చే నాలుగు లేబర్ కోడులను తక్షణమే రద్దు చేయాలని, గతంలో ఉన్న కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో సోమారపు ఎల్లయ్య,సుంచు కొమురయ్య,లింగాడపు యాకయ్య,ఎండి అక్బర్, కొంగర కవిత,తేళ్ల సంజీవ, తాళ్ల వెంకన్న ,మొరపాక సత్తమ్మ ,బాదావత్ వీరన్న, నూకల సంపత్ ,దూడపాక కృష్ణ ,వేల్పుల లక్ష్మి,దుర్గం ప్రభాకర్ ,సుంచు రవి ,కొమ్ము ప్రమోద్ ,శ్రీను తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ హామీలు అమలు చేయాలని నవంబర్ 24న ధర్నాలు జయప్రదం చేయండి



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 22/అక్షరం న్యూస్ :–

తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 3 సంవత్సరాల సంబరాలు పేరుతో ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తుందని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాయం చిన్న చంద్రన్న అన్నారు. కేసముద్రం లోని అంబేద్కర్ సెంటర్ లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు రేవంత్ రెడ్డి సర్కార్ ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ఇప్పటివరకు పూర్తిగా అమలు చేయడంలో విఫలమైనారని అన్నారు. పెన్షన్స్ పెంచకపోవడం,సబ్సిడీ గ్యాస్ అమలు చేయకపోవడం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి బిల్లులు ఇవ్వకపోవడం, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అని అన్నారు.గత సంవత్సరం వరి రైతులకు క్వింటాలకు 500 బోనస్ ఇవ్వటంలో ప్రభుత్వ విఫలమైందన్నారు.3సంవత్సరాల సంబరాల పేరుతో ప్రజాధనాన్నివిచల విడిగా ఖర్చు చేయకుండా ఇచ్చిన హామీల అమలు కోసం దృష్టి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.నవంబర్ 24న రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం సిపిఐ ఎంఎల్ మాస్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అన్ని జిల్లా కలెక్టర్ ఆఫీసుల ముందు ధర్నాకు పిలిపి ఇవ్వటం జరిగిందన్నారు.ఈ ధర్నా జయప్రదానికి వివిధ వర్గాల ప్రజానీకం పెద్ద ఎత్తున హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు ఆవుల కట్టయ, మండల నాయకులు పెరుమాండ్ల జానకి రాములు, పి వై ఎల్ జిల్లా నాయకులు జంపాల రాము,తో పాటుగా పుల్లయ్య,సుధాకర్,రాములు, బాలు,ఎల్లయ్య తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ఆయిన్బో పాఠశాల విద్యార్థుల ఎడ్యుకేషనల్ ట్రిప్



రామగిరి(పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 22 అక్షరం న్యూస్:

రామగిరి మండలం కల్వచర్లలోని రెయిన్బో పాఠశాల విద్యార్థులు ఎడ్యుకేషనల్ ట్రిప్ లో భాగంగా శనివారం సెంటినరీ కాలనీలోని పోస్ట్ ఆఫీస్ ను సందర్శించడం జరిగింది. పోస్ట్ ఆఫీస్ మేనేజర్ శివ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వ సంస్థ అయినటువంటి పోస్టల్ డిపార్ట్మెంట్ గురించి వివరించడం జరిగింది. పిన్కోడ్, పోస్టల్ సర్వీసులు, అకౌంటు తెరుచుట సేవింగ్స్, మరియు వివిధ పథకాలు సుకన్య సమృద్ధి యోజన మొదలగు అన్ని విషయాలపై విద్యార్థులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించడం జరిగింది. కేవలం పుస్తకాల చదువులే కాకుండా విద్యార్థులకు ఇలాంటి ఎడ్యుకేషనల్ ట్రిప్స్ విద్యార్థుల విజ్ఞానాన్ని ఎంతగానో పెంపొందిస్తుందని పాఠశాల కరస్పాండెంట్ వెలిషోజు శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధవి స్రవంతి దీప్తి లతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభాస్ ఫౌజీపై ప్రీక్వెల్ ఊహాగానాలు...




ఇప్పటి వరకు రెబల్ స్టార్ 'ప్రభాస్' సీక్వెల్ మూవీస్ మాత్రమే చేశారు. రెండు భాగాలుగా వచ్చిన 'బాహుబలి' భారీ విజయాన్ని సాధించగా.. నెక్ట్స్ కల్కి 2, సలార్ 2 రెడీ అవుతున్నాయి. ఈ లిస్ట్‌లో రాజాసాబ్ కూడా ఉంది. అయితే ఇవన్నీ సీక్వెల్స్ మాత్రమే. ఇప్పుడు ఓ సినిమాకు ప్రీక్వెల్ ప్రయత్నాలు జరుగుతున్నట్టుగా తెలుస్తోంది. ప్రస్తుతం ప్రభాస్ నటిస్తున్న సినిమాల్లో 'ఫౌజీ' కూడా ఒకటి. సెకండ్ వరల్డ్ వార్ బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమాకు హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్నారు. వచ్చే ఏడాది ఆగష్టులో ఈ సినిమా రిలీజ్‌కు ప్లాన్ చేస్తున్నారు. ఇమాన్వీ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ వారు భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. అయితే ఫౌజీ చిత్రానికి ప్రీక్వెల్ చేసే ప్లానింగ్‌లో ఉన్నారట రాఘవపూడి. ఇప్పటి వరకు వచ్చిన ఫౌజీ అవుట్ పుట్ పట్ల ప్రభాస్ చాలా హ్యాపీగా ఉన్నారట. హను వర్క్‌కు ఫిదా అవుతున్నాడట డార్లింగ్. అందుకే ఆయనతో మరో సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా ఓ టాక్ ఉంది. ఇప్పుడు దాదాపుగా ప్రీక్వెల్ ఫిక్స్ అయినట్టేనని తెలుస్తోంది. అయితే ఫౌజీ రిజల్ట్‌ను బట్టి ఈ ప్రాజెక్ట్ ఉంటుందా?, ఉండదా? అనేది డిసైడ్ కానుంది. పౌజీ హిట్ అయితే ప్రీక్వెల్ ఉండే ఛాన్స్ ఉంది, లేదంటే లేదు. ఏదేమైనా ఫౌజీ మాత్రం మామూలుగా ఉండదనేది ఇండస్ట్రీ ఇన్‌సైడ్ టాక్. ఇందులో ప్రభాస్ సైనికుడిగా కనిపించనున్నారు. యుద్ధంలో పుట్టిన ప్రేమకథగా ఈ సినిమా ఉంటుందని ముందు నుంచి ప్రచారంలో ఉంది. మరి ఈసారి హను ఎలా ప్లాన్ చేస్తున్నాడో చూడాలి.

## హల్దీ వేడుకలో స్మృతి మంధాన డ్యాన్స్



భారత మహిళా క్రికెట్ జట్టు వైస్-కెప్టెన్, డాషింగ్ బ్యాటర్ స్మృతి మంధాన పెళ్లి సందడి మొదలైంది. రేపు (నవంబర్ 23) మ్యూజిక్ కంపోజర్ పలాష్ ముచ్ఛల్‌ను పెళ్లి చేసుకోబోతున్న స్మృతి మంధాన, తాజాగా జరిగిన తన హల్దీ వేడుకతో అభిమానులను ఆకట్టుకుంది. ఈ వేడుకలో మంధాన తన భారతీయ టీమ్ మేట్స్‌తో కలిసి ఉత్సాహంగా డ్యాన్స్ చేసింది. అంతా పసుపు రంగు దుస్తుల్లో మెరిసిపోతూ ఆ వేడుకకు ప్రత్యేక కళ తీసుకొచ్చారు. మంధాన హల్దీ వేడుక డ్యాన్స్ ఫ్లోర్‌పై ఏకంగా ఏడుగురు భారత క్రికెట్ స్టార్లు సందడి చేశారు. షఫాలీ వర్మ, రిచా ఘోష్, శ్రేయాంక పాటిల్, రేణుకా సింగ్, శివాలి షిండే, రాధా యాదవ్, జెమీమా రోడ్రిగ్స్ వంటి ఆటగాళ్లు అందరూ పసుపు దుస్తుల్లో వచ్చి హల్దీ థీమ్‌కు మ్యాచ్ అయ్యారు. అందరూ కలిసి ఉత్సాహంగా పెళ్లి పాటలకు డ్యాన్స్ చేస్తూ, మంధాన పెళ్లి వేడుకను పండుగలా మార్చేశారు. ఈ స్నేహం, టీమ్ స్పిరిట్ చూడముచ్చటగా ఉంది. వరల్డ్ కప్ విన్నర్ షఫాలీ వర్మ, ఈ డ్యాన్స్ వీడియోను తన సోషల్ మీడియాలో షేర్ చేస్తూ దానికి లడ్కీ వాలే(వధువు తరపువారు) అని క్యాప్షన్ ఇచ్చింది. ఈ వేడుక కేవలం పసుపు వేడుక మాత్రమే కాదు, ఇదొక చిన్న క్రికెట్ రీయూనియన్ లా మారింది. ఇటీవల మహిళల వరల్డ్ కప్ గెలిచిన జట్టులోని సభ్యులు షఫాలీ, రాధా, రిచా, రేణుక, జెమీమా అందరూ కలిసి మంధాన పెళ్లి వేడుకలో పాల్గొనడం హైలైట్‌గా నిలిచింది. మహారాష్ట్ర ప్రీమియర్ లీగ్‌లో స్మృతి మంధాన సహచర క్రీడాకారిణి అయిన శివాలి షిండే కూడా ఈ సెలబ్రేషన్‌లో భాగమైంది. చాలా రోజుల తర్వాత పబ్లిక్‌గా కనిపించిన శ్రేయాంక పాటిల్ కూడా ఈ వేడుకలో పాల్గొనడం అభిమానులను ఆకట్టుకుంది.స్మృతి మంధాన గురువారం రోజు తన టీమ్ మేట్స్‌తో కలిసి బాలీవుడ్ పాట సంఝో హెూ హీ గయాకు డ్యాన్స్ చేస్తూ సరదాగా తన ఎంగేజ్‌మెంట్‌ను కన్ఫర్మ్ చేసింది. శుక్రవారం రోజు పలాష్ ముచ్ఛల్ ఒక ఎమోషనల్ వీడియోను షేర్ చేశాడు. ఆ వీడియోలో భారత్ వరల్డ్ కప్ గెలిచిన ముంబైలోని డీవై పాటిల్ స్టేడియం పిచ్‌పై మంధాన కళ్లకు గంతలు కట్టి తీసుకొచ్చి, మోకాలిపై కూర్చుని ఉంగరం ఇచ్చి ప్రపోజ్ చేశాడు. ఆమె యస్ చెప్పింది అంటూ పలాష్ ఆ వీడియోకు క్యాప్షన్ ఇచ్చాడు.కాగా స్మృతి మంధాన ఇటీవల ముగిసిన వరల్డ్ కప్‌లో అద్భుతంగా ఆడింది. ఆమె 9 ఇన్నింగ్స్‌లలో 434 పరుగులు చేసి, ఒక ఎడిషన్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత క్రీడాకారిణిగా నిలిచింది. ఫైనల్‌లో కూడా 45 పరుగుల కీలక ఇన్నింగ్స్ ఆడి, భారత్ టైటిల్ గెలవడంలో ముఖ్యపాత్ర పోషించింది.

# రోడ్డు ప్రమాదాలను నివారిస్తాం అందరి సహకారంతో సురక్షిత ప్రయాణం అందించడానికి సిద్ధం సీపీ అంబర్ కిషోర్ ఝూలి





జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 22 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

రోడ్డు ప్రమాద రహిత ప్రాంతం లక్ష్యంగా పోలీస్ శాఖ, అన్ని శాఖలను సమన్వయం చేసుకుని రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతోందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.ప్రమాదాల నివారణ చర్యలలో భాగంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ వేంపల్లి - ముల్కల బ్రిడ్జ్, గుడిపేట వద్ద ఉన్న బ్రిడ్జ్, ఇతర ప్రాంతాలలో ఆర్%అ%బి శాఖ, ఎక్సైజ్, ఆర్టీవో, హైవే ఇంజనీర్ అధికారులు వీరితో పాటు గ్రామ రోడ్డు సేఫ్టీ కమిటీ సభ్యుల సమన్వయంతో కలిసి పర్యటించి గతంలో ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం వాటిల్లిన 'బ్లాక్ స్పాట్' లను స్వయంగా పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో ప్రమాదాలకు గల సాంకేతిక కారణాలను విశ్లేషించి, తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని సంబంధిత



అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో ఆయా చోట్ల ప్రమాదాలు పునరావృతం కాకుండా తగు సూచనలు చేశారు. బ్లాక్ స్పాట్ ల వద్ద స్పీడ్ బ్రేకర్లు, లైటింగ్, రంబుల్ స్ట్రిక్స్, వేగనియంత్రణ సూచికలు, రాంగ్ రూట్లో వాహనాలు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కమీషనరేట్ పరిధిలో తరుచూ ప్రమాదాలు జరిగే గుర్తించి రోడ్ సేఫ్టీ కమిటీ లు ఏర్పాటు చేసి, అన్ని శాఖ ల సమన్వయము తో ప్రమాదాలకు గల కారణాలు గుర్తించి వాటికీ నివారణ మార్గాలు చేస్తూ రోడ్ ప్రమాదాల సంఖ్య తాగించడం జరుగుతుంది. అతివేగంతో బాధ్యతరహిత్య ప్రయాణాల వల్ల జరిగే రోడ్డు ప్రమాదాల వలన ఎక్కువగా కుటుంబాలు విచ్చిన్నం అవుతున్నాయి. ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు హెల్మెట్ తప్పక ధరించాలని విద్యార్థులకు సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనం నడపరాదని, చలికాలంలో మంచు వల్ల రోడ్డు స్పష్టంగా కనిపించకపోవడం కూడా ప్రమాదాలకు ఒక కారణమని దానికి తగిన విధంగా జాగ్రత్తలు తీసుకొని నెమ్మదిగా ప్రయాణించాలని కోరారు. ప్రధాన రహదారి పై నిరంతర పెట్రోలింగ్ చేస్తూ రోడ్లపై వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, సీఐ అశోక్ కుమార్, రోడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు, మున్సిపల్ కమీషనర్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వం నాలుగు కార్మిక వ్యతిరేక కోడలను రద్దు చేయాలి

**చిలుక శంకర్. పీ సి కే ఎస్ (ఐ ఎఫ్ టి యు) జిల్లా ప్రధాన కార్యదర్శి.లి**




జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 22 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్నాలుగు లేబర్ కోడుల ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎన్ టీ పీ సీ. సెంటర్ లో లేబర్ కోడ్ ఆర్డర్ కాపీలను పెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం (ఐ ఎఫ్ టీ యు) ఆధ్వర్యంలో శనివారం తగలబెట్టి నిరసన తెలిపారు.మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడులను తక్షణమే అమలు చేయాలని ప్రకటనను కేంద్ర నియమాలు ఇంకా నోటిపై చేయబడని కోడులను వారం రోజుల్లో అమలు చేయాలని ప్రకటనను భారత కార్మిక సంఘాల సమాఖ్య తీవ్రంగా ఖండిస్తోందన్నారు ఈ సందర్భంగా లిపెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం (ఐ ఎఫ్ టీ యు) జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుక శంకర్.లి మాట్లాడుతూ బీహార్ ఎన్నికల పర్యవసరంగా వచ్చిన విజయాన్ని అడ్డుపెట్టుకొని ప్రభుత్వం ఈ ప్రకటన చేసిందని 80 కోట్ల మంది ప్రజలు ఐదు కిలోల ఉచిత రేషన్ పై ఆధారపడడం కొన్ని వేల రూపాయల నగదు బదిలీలకు స్పందించే ప్రజలు దయనీయమైన లేమి వంటి వాస్తవాలను కూడా ప్రభుత్వం విస్మరిస్తుందన్నారు కార్మిక వ్యతిరేక మార్పులను అత్యధిక మెజార్టీ ట్రేడ్ యూనియన్లు పూర్తిగా వ్యతిరేకించాయని సంప్రదింపుల కోసం కోడు యూనియన్లను చేసిన విజ్ఞప్తులను కేంద్రం పట్టించుకోలేదన్నారు ఈ కోడలను వ్యతిరేకిస్తున్నందున అనేక రాష్ట్ర ప్రభుత్వాలు ఇంకా నిబంధనలు రూపొందించలేదని అయినప్పటికీ ప్రభుత్వం ఈ ప్రకటన చేసిందన్నారు కార్మిక వర్గానికి అనుకూలంగా ఉండే ఏ వాదనను కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. దేశంలో అత్యధిక శాతం శ్రామిక శక్తి అసంఘటిత రంగంలో ఉందని మరియు దేశంలోని అధిక శాతం ఉద్యోగాలు తాత్కాలికమైనవి తక్కువ మంది మాత్రమే కనీస వేతనాలు లేదా ఈఎస్ఐ పిఎఫ్ వంటి ప్రయోజనాలు పొందుతున్నారు అని అన్నారు వారికి చట్టపరమైన హెూదా ఉంది ఈ కోడల ప్రకటన ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు ఇప్పటివరకు కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కూడా ఉల్లంఘించే వాతావరణాన్ని సృష్టిస్తుందన్నారు యూనియన్ గా ఏర్పడటానికి మరియు పోరాటానికి కష్టపడి సాధించుకున్న హక్కులను ఈ కోడులా దాడి చేశాయని మరియు కార్మికులపై కార్పోరేట్ దాడికి మరింత ఊతమిస్తాయి అన్నారు ఉద్యోగాలలో తీసుకోవడం తీసివేయడం నిరవధిక పని గంటలు ప్రజాస్వామ్య హక్కులపై ఆంక్షలు విధించడం కోసం కార్పొరేట్ లో చాలాకాలంగా ఒత్తిడి చేస్తున్నాయి అన్నారు. మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, నాలుగు లేబర్ కోడుల రద్దుకై అన్ని కార్మిక సంఘాలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం జిల్లా నాయకులు బి బుచ్చన్న, ఆర్ రాయమల్లు, గుండు రాజన్న ,మెండే రమేష్ . కుమారస్వామి, పొన్నాల శ్రీనివాస్, కనపర్తి రమేష్ , తీగల సదయ్య, పి అభిలాష్ , ఎనగంటి రాజు , తిరుపతి, గౌస్, ఉద్దీన్, సిద్ధ గణేష్ .తో పాటు 25 మంది కార్మికులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.




## వారణాసిలో మ్యూజిక్ అదుర్స్

**ఆరు పాటలుంటాయని హింట్ ఇచ్చిన కీరవాణి**

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ట్రెండింగ్‌లో ఉన్న సినిమా 'వారణాసి'. రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా తెరకెక్కుతోన్న ఈ యాక్షన్ అడ్వెంచర్ మూవీకి సంబంధించిన ప్రతి వార్త క్షణాల్లో వైరల్ అవుతోంది. ప్రజలు కూడా ఈ మూవీపై క్యూరియసిటీతో ఉన్నారు. తాజాగా చిత్ర సంగీత దర్శకుడు కీరవాణి ఈ సినిమాపై మ్యూజికల్ అప్‌డేట్ ఇచ్చారు. గోవా వేదికగా జరుగుతోన్న ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఇఫి) వేడుకలకు హాజరైన కీరవాణి.. 'వారణాసి'లో సంగీతం ఎవరూ ఊహించని స్థాయిలో ఉంటుందన్నారు. 'అభిమానులు ఈ చిత్రంలో అద్భుతమైన సంగీతాన్ని వింటారు. అంతకు మించి ఇప్పుడే ఈ ప్రాజెక్ట్ గురించి ఏం చెప్పలేను. 'వారణాసి'లో మొత్తం ఆరు పాటలు ఉంటాయి. మనం చేసే పని ఏదైనా కానీ.. దానిపై మనకు స్పష్టత, మనపై మనకు నమ్మకం ఉంటే ఏవిషయమూ గందరగోళంగా అనిపించదు. ఒత్తిడిగా కూడా ఉండదు. నాకు ఈ ప్రాజెక్ట్ విషయంలో ఎటువంటి గందరగోళం లేదని చెప్పారు.

# ముగిసిన తొలి రోజు ఆట..



- మలుపు తిప్పిన కుల్దీప్ యాదవ్!
- 6 వికెట్లకు సౌతాఫ్రికా 247 పరుగులు
- సునాయస క్యాచ్ లు నేలపాలు

గౌహతి టెస్ట్‌లో మొదటి రోజు ఆట ముగిసే సమయానికి దక్షిణాఫ్రికా 6 వికెట్లు కోల్పోయి 247 పరుగులు చేసింది. టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా మొదట బ్యాటింగ్ ఎంచుకున్నాడు. మూడో సెషన్‌లో భారత జట్టు 81వ ఓవర్లో కొత్త బంతిని తీసుకోవడంతో భారత్ కం బ్యాక్ చేయగలిగింది. కొత్త వ్యూహం పనిచేసింది. ఎందుకంటే ఆ తరువాతి ఓవర్లో మహ్మద్ సిరాజ్ ఓ వికెట్ తీశాడు. ప్రస్తుతం దక్షిణాఫ్రికా సెనురన్ ముత్తుసామి, కైల్ వెరెయిన్ నాటౌట్‌గా నిలిచారు. దక్షిణాఫ్రికాకు చెందిన బ్యాట్స్‌మెన్‌లు బ్యాటింగ్‌లో మంచి ప్రారంభం ఇచ్చారు. కానీ ఎవరూ పెద్ద ఇన్నింగ్స్ ఆడలేకపోయారు. ఓపెనర్లు ఎయిడెన్ మార్క్రమ్, రయాన్ రికల్టన్ 82 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యం నెలకొల్పారు. తరువాత కేవలం 3 బంతుల వ్యవధిలో మార్క్రమ్, రికల్టన్ ఇద్దరూ అవుట్ అయ్యారు. ఆ తర్వాత టెంబా బావుమా, ట్రిస్టన్ స్టబ్స్ 84 పరుగుల మరో మంచి భాగస్వామ్యం నెలకొల్పారు. దాంతో రెండు సెషన్లు సఫారీలే ఆధిపత్యం చెలాయించారు.రెండో సెషన్ ముగిసే సమయానికి దక్షిణాఫ్రికా 2 వికెట్ల నష్టానికి 156 పరుగులు చేసింది. అయితే మూడో సెషన్‌లో భారత బౌలర్లు అద్భుతంగా రాణించి వికెట్లు తీశాయిుుుుు. మూడో సెషన్‌లో 26.5 ఓవర్లు బౌలింగ్ చేసి 92 పరుగులు ఇచ్చి 3 విలువైన వికెట్లు తీశారు. మొదటి 2 సెషన్లలో భారత బౌలర్లు కేవలం 2 వికెట్లు తీయగా, చివరి సెషన్‌లో కొత్త బంతి తీసుకున్నాక భారత బౌలర్లు 3 వికెట్లు పడగొట్టారు. రెండో రోజు ఉదయం భారత జట్టు దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌ను 300 పరుగుల లోపే ముగించాలని భావిస్తుంది. ఆదివారం ఉదయం పిచ్ అనుకూలిస్తే సఫారీలు తొలి సెషన్లో ఆలౌట్ అవుతారు.రెండో టెస్టులో తొలిరోజు కుల్దీప్ యాదవ్ ఆకట్టుకున్నాడు. 3 వికెట్లు కీలక వికెట్లు తీసి దక్షిణాఫ్రికాపై ఒత్తిడి పెంచాడు. కానీ మరో ఎండ్ లో అంతగా సహకారం లభించలేదు. గౌహతి టెస్ట్‌లో మొదటి రోజున భారత్ తరపున విజయవంతమైన బౌలర్‌గా నిలిచాడు. జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, రవీంద్ర జడేజా ఒక్కో వికెట్ తీశారు. గౌహతిలోని బర్సపరా స్టేడియం తొలిసారిగా టెస్ట్ మ్యాచ్‌కి ఆతిథ్యం ఇస్తోందని తెలిసిందే. మొదటి రోజు దక్షిణాఫ్రికా తరపున అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా ట్రిస్టన్ స్టబ్స్ నిలిచాడు. 49 పరుగులు చేసిన స్టబ్స్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ బౌలింగ్‌లో రాహుల్ క్యాచ్ పట్టడంతో ఔటయ్యాడు.దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా 41 పరుగులు చేయగా, మార్క్రమ్ 38, మరో ఓపెనర్ రియాన్ రికెల్టన్ 35 పరుగులు చేశారు. టోనీ డె జోర్జి 28 పరుగులకు సిరాజ్ బౌలింగ్ లో ఔటయ్యాడు. సమష్టిగా ఆడి పరుగులు చేయడంతో ఒక్క హాఫ్ సెంచరీ నమోదు కాకున్నా తొలిరోజు ఆటలో దక్షిణాఫ్రికా 6 వికెట్ల నష్టానికి 247 రన్స్ చేసింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన సౌతాఫ్రికాకు ఓపెనర్లు మార్క్‌రమ్, ర్యాన్ రికెల్టన్ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. అయితే బుమ్రా వేసిన ఇన్నింగ్స్ ఏడో ఓవర్‌లో 4 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద మార్క్‌రమ్ ఇచ్చిన సునాయస స్లిప్ క్యాచ్‌ను కేఎల్ రాహుల్ నేలపాలు చేశాడు. ఈ అవకాశాన్ని అతను సద్వినియోగం చేసుకున్నాడు. మరో రెండు రనౌట్ అవకాశాలను కూడా భారత్ చేజార్చుకుంది. ఇక టీ బ్రేక్‌కు ముందు మార్క్‌రమ్‌ను బుమ్రా క్లీన్ బౌల్డ్ చేశాడు. దాంతో సౌతాఫ్రికా 82/1 స్కోర్‌తో టీ బ్రేక్‌కు వెళ్లింది.రెండో సెషన్ ఆరంభంలోనే ర్యాన్ రికెల్టన్‌ను కుల్దీప్ యాదవ్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. ఈ పరిస్థితుల్లో ట్రిస్టన్ స్టబ్స్, టెంబా బవుమా జట్టును ఆదుకున్నారు. భారత బౌలర్ల సహనాన్ని పరీక్షించిన ఈ జోడీ.. ఓపికగా ఆడుతూ వీలుచిక్కిన బంతిని బౌండరీకి తరలించింది. దాంతో సౌతాఫ్రికా 156/2 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది.మూడో సెషన్‌లో భారత బౌలర్లు చెలరేగారు. 84 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో పాతుకుపోయిన బవుమా-స్టబ్స్ జోడీని జడేజా విడదీసాడు. హాఫ్ సెంచరీకి చేరువైన బవుమాను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. ఆ కాసేపటికే స్టబ్స్‌ను కుల్దీప్ యాదవ్ క్యాచ్ ఔట్ చేసి హాఫ్ సెంచరీ చేయకుండా అడ్డుకున్నాడు. టోనీ డీ జోర్జీ, వియాన్ మల్డర్ ఆచితూచి ఆడే ప్రయత్నం చేయగా.. కుల్దీప్ యాదవ్ మరోసారి అడ్డుకున్నాడు. మల్డర్(13)ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. కొత్త బంతిని అందుకున్న తర్వాత టోర్నీ డీ జోర్జి(26)ని సిరాజ్ కీపర్ క్యాచ్‌గా ఔట్ చేశాడు. ఆ తర్వాత నాలుగు బంతులకే బ్యాడ్ లైట్ కారణంగా ఆట ఆగిపోయింది. తొలి రెండు సెషన్లలో ఒక్కో వికెట్ మాత్రమే తీసిన భారత్.. ఆఖరి సెషన్‌లో మాత్రం 4 వికెట్లు పడగొట్టింది. ఇందులో కుల్దీప్ యాదవ్ రెండు వికెట్లు తీసి మ్యాచ్‌ను భారత్‌వైపు మలుపు తిప్పాడు.



# ఆస్కార్ ఎంట్రీ పొందిన హోమ్‌బౌండ్





ఆస్కార్ 2026' కు భారత్ తరపున అధికారిక ఎంట్రీ పొందిన చిత్రం 'హోమ్‌బౌండ్'. 'ది బెస్ట్ ఇంటర్నేషనల్ ఫీచర్' విభాగంలో సెలెక్ట్ అయిన ఈ సినిమాలో ఇషాన్ ఖట్టర్ , విశాల్ జెత్వా, జాన్వీ కపూర్ ప్రధాన పాత్రధారులు. సెప్టెంబరులో థియేటర్లలో విడుదలైన ఈ సినిమా ప్రస్తుతం ఓటీటీ 'నెట్‌ఫ్లిక్స్' లో స్ట్రీమింగ్ అవుతోంది. 23 చిత్రాలను వెనక్కినెట్టి అకాడమీ అవార్డుకు ఎంట్రీ పొందిన 'హోమ్‌బౌండ్'లో ఏముందన్నది చర్చిస్తున్నారు. అది ఉత్తరాదిలోని ఓ గ్రామం. చందన్ కుమార్ (విశాల్ జెత్వా), మహ్మద్ షోయబ్ (ఇషాన్ ఖట్టర్) మంచి స్నేహితులు. వేర్వేరు సామాజిక వర్గాలు, మతాలకు చెందిన వారు సమాజంలో అవమానాలకు గురవుతుంటారు. ఎలాగైనా ప్రభుత్వ ఉద్యోగం సాధించి, తమకంటూ గుర్తింపు పొందేందుకు ప్రయత్నాలు మొదలుపెడతారు. పోలీసు కావడమే ఇద్దరి లక్ష్యం. అలా కానిస్టేబుల్ పరీక్ష రాసినా.. ఫలితాల కోసం నిరీక్షించాల్సిన పరిస్థితి. కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉండటంతో షోయబ్ ఓ కంపెనీలో ఆఫీస్ బాయ్‌గా చేరతాడు. చందన్ డిగ్రీ చదివేందుకు.. తాను ఇష్టపడిన సుధా భారతి (జాన్వీ కపూర్) చదివే కాలేజీలో జాయిన్ అవుతాడు. ఆ తర్వాత ఊహించని రీతిలో చందన్, షోయబ్ మధ్య మనస్పర్థలొస్తాయి. దానికి కారణమేంటన్నదే కథ. వాస్తవ సంఘటనల ఆధారంగా రూపొందిన సినిమా ఇది. స్నేహం, వివక్ష, ప్రభుత్వ ఉద్యోగానికి ఉండే పోటీ, కొవిడ్ కష్టాలు.. ఇలా పలు పార్శ్వాల తో కూడిన ఈ కథను ఎవరే కోణంలో చూస్తే అదే ప్రధానాంశంగా అనిపిస్తుంది. నెమ్మదిగా సాగినా ఎమోషనల్‌గా కనెక్ట్ అవుతుంది. స్నేహితులైన చందన్, షోయబ్‌ల లక్ష్యమేంటన్నది ప్రారంభంలోనే అర్థమ వుతుంది. ప్రభుత్వ ఉద్యోగానికి ఉండే తీవ్ర పోటీ, పరీక్ష రాసినా ఫలితం తేలకపోతే అభ్యర్థులు పడే మనోవేదన, ఒకవేళ పరీక్షలన్నింటిలో పాస్ అయినా పోస్టింగ్ ఆలస్యం కావడం, చివరకు సర్కారు కొలువుపై ఆశలు వదులుకుని ఏదో ఒక పనిలో చేరడం.. ఇలా మన చుట్టూ జరిగిన, జరుగుతున్న వాటిని కళ్లకు కడుతూ కథలోకి లీనమయ్యేలా చేశారు దర్శకుడు. చందన్ పాత్ర కోణంలో కుల వివక్ష, షోయబ్ పాత్ర వైపు నుంచి మతపరమైన ఇబ్బందులే ప్రధానాంశాలు. స్నేహితుల మధ్య గొడవ జరిగినప్పటి నుంచి స్టోరీ ఎమోషనల్‌గా సాగుతుంది. ఇషాన్, విశాల్ ఒకరికొకరు పోటీ పడి నటించారు. సుధా భారతిగా జాన్వీ కపూర్ కనిపించేది కొద్దిసేపే అయినా ఆకట్టుకుంటారు. 'ఆస్కార్' ఎంట్రీతోపాటు ఇటీవల జరిగిన టొరంటో అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో రెండో రన్నరప్‌గా ఇంటర్నేషనల్ పీపుల్స్ ఛాయిస్ అవార్డునూ గెలుచుకుంది.




# మహిళలు బలహీనులు కాదు..బలవంతులు

**నటి రష్మిక మందన్నా కామెంట్స్**



ప్రస్తుతం ఫుల్ ఫామ్‌లో దూసుకెళ్తున్న హీరోయిన్ రష్మిక మందన్నా, భాష ఏదైనా పట్టించుకోకుండా వరుస సినిమా ప్రాజెక్టులతో బిజీగా గడుపుతోంది. అదే వేగంతో విజయాలు కూడా అందిపుచ్చుకుంటూ స్టార్ హీరో రేంజ్ ఫ్యాన్‌బేస్‌ను సంపాదించుకుంది. తాజాగా విడు దలైన 'గర్ల్‌ఫ్రెండ్' సినిమాతో మరో హిట్ తన ఖాతాలో వేసుకున్న రష్మిక, సినిమాలకే కాకుండా సోషల్ మీడియాలో కూడా యాక్టివ్‌గా ఉండి అభిమానులతో కంటిన్యూ టచ్‌లో ఉంటుంది. ఇటీవల ఆమె స్త్రీశక్తి గురించి ఓ ఆసక్తికరమైన పోస్ట్‌ను షేర్ చేస్తూ అందరి దృష్టిని ఆకర్షించింది. అమ్మాయిలంతా ఏకమై నిలిస్తే ఆ శక్తిని ఎవరూ ఆపలేరని ఆమె స్పష్టంగా తెలిపింది. మహిళల మధ్య ఉండే భావో ద్వేగ అనుబంధం వేరే స్థాయిలో ఉంటుందని, మంచి స్నేహితురా లితో దగ్గరైతే జరగబోయే విషయాలు ముందే అర్థమైపోతాయనే ఫీలింగ్ కలుగుతుందని చెప్పింది. స్త్రీలు ఒకరికొకరు మద్దతు ఇస్తే జీవితం మరింత సులభమవుతుందని, వారు బలహీనులు కాదు, ఎంతో ప్రేమతో, బలంతో ఉండే వ్యక్తులని రష్మిక పేర్కొంది. ఎల్లప్పుడూ తనతో ఉండే స్నేహితురాళ్లకు కృతజ్ఞతలు చెబుతూ, ప్రతి ఒక్కరి జీవితంలో కూడా ఇలాంటి మంచి ఫ్రెండ్స్ ఉండాలని కోరుకుంటు న్నానని ఆమె చెప్పింది.

# 2025 యాషెస్‌లో ఆస్ట్రేలియా శుభారంభం

**తొలి టెస్టులో ఇంగ్లాండ్?పై ఘన విజయం**

**ఆసీస్ ను ఊచకోత కోసిన ట్రావిస్ హెడ్**

**10 వికెట్లతో సత్తా చాటిన మిచెల్ స్టార్క్?**

ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్‌లో ఆతిథ్య ఆస్ట్రేలియా శుభారంభం చేసింది. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో ఆస్ట్రేలియా 8 వికెట్ల తేడాతో ఇంగ్లండ్‌ను చిత్తు చేసింది. 205 పరుగుల లక్ష్యఛేదనలో భాగంగా రెండో ఇన్నింగ్స్ బరిలోకి దిగిన ఆసీస్.. ట్రావిస్ హెడ్(83 బంతుల్లో 16 ఫోర్లు, 4 సిక్స్‌లతో 123) విధ్వంసకర శతకంతో 28.2 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి విజయాన్ని కైవసం చేసుకుంది.రెండు రోజుల్లోనే ముగిసిన ఈ మ్యాచ్‌లో ట్రావిస్ హెడ్ అసాధారణ బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. బ్యాటింగ్‌కు ప్రతికూలంగా ఉన్న వికెట్‌పై టీ20 తరహా బ్యాటింగ్‌తో విరుచుకుపడ్డాడు. రెండో ఇన్నింగ్స్‌లో ఓపెనర్‌గా బరిలోకి దిగి 36 బంతుల్లోనే హాఫ్ సెంచరీ నమోదు చేసిన ట్రావిస్ హెడ్.. 69 బంతుల్లోనే శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. అతని దూకుడైన బ్యాటింగ్‌తో హోరాహోరీ తప్పదనుకున్న మ్యాచ్ ఏకపక్షంగా ముగిసింది. అతనికి తోడుగా మార్నస్ లబుషేన్(49 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 51 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించాడు.ఇంగ్లండ్ బౌలర్లలో బ్రైడన్ కార్స్ ఒక్కడే రెండు వికెట్లు తీయగా.. మిగతా బౌలర్లు తేలిపోయారు. ఈ విజయంతో ఐదు టెస్ట్‌ల యాషెస్ సిరీస్‌లో ఆసీస్ 1-0తో ఆధిక్యంలో నిలిచింది. ఇరు జట్ల మధ్య రెండో టెస్ట్ నవంబర్ 29 నుంచి కాన్‌బెర్రా వేదికగా ప్రారంభం కానుంది.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 172 పరుగులకే కుప్పకూలింది. హ్యారీ బ్రూక్(61 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 52) ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించగా.. ఓలీ పోప్(58 బంతుల్లో 4 ఫోర్లతో 46), జెమీ స్మిత్(22 బంతుల్లో 6 ఫోర్లతో 33) పర్వాలేదనిపించారు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్(7/58) ఏడు వికెట్లతో నిప్పులు చెరిగాడు. బ్రెండన్ డొగ్గెట్(2/27) రెండు వికెట్లు తీయగా.. కామెరూన్ గ్రీన్‌కు ఓ వికెట్ దక్కింది. అనంతరం ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 132 పరుగులకు ఆలౌటైంది. అలెక్స్ క్యారీ(26), కామెరూన్ గ్రీన్(24) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ట్రావిస్ హెడ్(21) విఫలమయ్యాడు. బెన్ స్టోక్స్(5/23) ఐదు వికెట్లు తీయగా.. బ్రైడన్ కార్స్ (3/45) మూడు వికెట్లు పడగొట్టాడు. జోఫ్రా ఆర్చర్(2/11)కు రెండు వికెట్లు దక్కాయి.ఇక 40 పరుగుల స్వల్ప ఆధిక్యంతో రెండో రోజు రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ 164 పరుగులకు ఆలౌటైంది. గస్ అట్కిన్సన్(32 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 37), ఓలీ పోప్(57 బంతుల్లో 2 ఫోర్లతో 33) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్(3/55)తో పాటు స్కాట్ బోలాండ్(4/33) నాలుగు వికెట్లు పడగొట్టాడు.బ్రెండన్ డొగ్గెట్(3/51) మూడు వికెట్లు తీసాడు. దాంతో ఆసీస్ ముందు 205 పరుగుల లక్ష్యం నమోదైంది. బ్యాటింగ్‌కు ప్రతికూలంగా ఉన్న ఈ వికెట్‌పై ఈ లక్ష్యాన్ని ఛేదించడం ఆసీస్‌కు కష్టమవుతుందని అంతా అనుకున్నారు. కానీ ట్రావిస్ హెడ్ ఓపెనర్‌గా బరిలోకి దిగి టీ20 బ్యాటింగ్‌తో మ్యాచ్‌ను ఏకపక్షం చేశాడు

# దేశ కార్మిక కుటుంబాల్ని చీకటి పాలు చేసే లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

- ఇది భారత కార్మికవర్గ చరిత్రలో బ్లాక్ ఫ్రైడే
- ప్రతిఘటన , పోరాటాలకు సిద్ధమవ్వాలి భూక్య రమేష్ పిలుపు
- పలు కార్మిక పని ప్రాంతాల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో నోటిఫికేషన్ ప్రతులు దగ్ధం చేసిన కార్మికులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 22 /అక్షరం న్యూస్: యాభై కోట్ల కార్మిక కుటుంబాల జీవితాల్ని చీకటిపాలు చేసే లేబర్ కోడ్స్ అమలు కోసం మోడీ ప్రభుత్వం ఈరోజు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందనీ. పైగా ప్రధాని మోడీ ట్వీట్ చేస్తూ, “ఇది స్వాతంత్ర్యం తర్వాత కార్మికవర్గ ప్రయోజనార్థం చేపట్టిన సంస్కరణల్లో ఒకటి” అని ఆత్మస్తుతి చేసుకున్నారనీ, ఈ చీకటి చట్టాల అమలు బడా పెట్టుబడిదారీ , కార్పోరేట్ వర్గాలకు వరం వంటిదనీ, కార్మిక వర్గానికి శాపం వంటిదని, ఐక్య పోరాటాలకు సిద్ధమైతే తప్ప లేబర్ కోడ్ లను తిప్పికొట్టలేమని అన్నారు. కొత్తగూడెం జిల్లా కేంద్రంలో పలు కార్మిక పని ప్రాంతాల్లో లేబర్ కోడ్ ల వెంటనే రద్దు చేయాలని, కార్మిక వర్గానికి వ్యతిరేకంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేయకూడదని సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అందులో భాగంగా సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వద్ద జరిగిన నోటిఫికేషన్ ప్రతుల దగ్ధం కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు భూక్య రమేష్ పాల్గొని మాట్లాడుతూ ఇప్పుడున్న 29 లేబర్ చట్టాలు కల్పిస్తున్న కనీస సౌకర్యాలు, హక్కులను సైతం ఇక అధికారికంగా కాలరాయడమేనని, చట్టబద్ధ హక్కుల్ని చట్ట విరుద్ధంగా కాలరాసే దశ నుండి ఇక చట్టబద్ధంగా కాలరాసే దశకు మలుపు తిరిగే చీకటి పరిణామమిదన్నారు. ఆచరణలో పారిశ్రామిక, కార్పొరేట్ వర్గాల దాడికి శ్రామిక, కార్మికవర్గాల్ని బలిపశువు చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడమేనని పేర్కొన్నారు .ఈరోజు దేశ, విదేశీ కార్పొరేట్ వర్గాలకు “శుభ శుక్రవారం” (గుడ్ ఫ్రైడే) కాగా, శ్రామిక కార్మికవర్గాలకు “చీకటి శుక్రవారం” (బ్లాక్ ఫ్రైడే) గా చరిత్రలో నిలుస్తుందన్నారు. కరోనా కంటే ముందే వేజ్ కోడ్ ని పార్లమెంట్ ఆమోదించింది. మరో మూడింటిని కరోనాలో ఆమోదించిందనీ, వీటిని వ్యతిరేకిస్తూ గత ఏడు సంవత్సరాల నుండి వరసగా సార్వత్రిక సమ్మెలతో సహా భారత కార్మికవర్గం పోరాటాలను ఉదృతం చేస్తూ కార్మికులకు చైతన్యం కలిగించి బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో పలు పని ప్రాంతాల్లో లేబర్ కోడ్ల నోటిఫికేషన్ లను దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు గూగులోత్ సక్రాం, రాజేష్,రాణి, మోహన్ ,రాధ తదితరులు పాల్గొన్నారు.

## 18 ఏళ్లు రావటం మెజారిటీ కాదు నిండడం మెజారిటీ వయస్సు

- విద్యార్థులకు అవగాహన కల్పించిన న్యాయమూర్తి కే. సునీత



పెద్దపల్లి టౌన్ నవంబర్ 22 అక్షరం న్యూస్

విద్యార్థులు చట్టాలపై పూర్తి అవగాహనతో ఉండాలని న్యాయమూర్తి కే. సునీత అన్నారు శనివారం రోజు న్యాయ సేవాదికార సంస్థ అధ్వర్యంలో స్థానిక జూనియర్ కలశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే.సునీత మాట్లాడుతూ 18 సంవత్సరాలు పూర్తి కాకముంధు ప్రేమ పెళ్లి చేస్కోడం వల్ల యువత తెలియకుండానే నేరాలలో ఎలా ఇరుక్కుంటున్నారు,18 ఏళ్లు లోకీ ఎంటర్ కావడం మెజారిటీ కాదని 18 ఏళ్లు నిండడం మెజారిటీ వయస్సని మరియు బాల్యవివాహం ఎలా రద్దు చేస్కోవచ్చు అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు అనంతరం పోక్సో న్యాయమూర్తి కె. స్వప్న రాణి మాట్లాడుతూ సైబర్ నేరాలలో ఇరుక్కో కుండా తీస్కోవల్సిన జాగ్రత్తల గురించి మరియు లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం వల్ల ఎదురయ్యే పరిణామాలను విద్యార్తులకు వివరించారు. ఈకార్యక్రమంలో న్యాయవాదులు నుచ్చు శ్రీనివాస్,టి. హనుమాన్ సింగ్, ఎం. శరత్ కుమార్, టి. నరేష్, ఆర్. ఝాన్సీ తధితరులు పాల్గొన్నారు

## 24న జరుగు మాదిగ జ్ఞాన వనభోజనాలకు

- విజయవంతం చేయాలి
- ప్రతిగ్రామం నుంచి కుటుంబ సమేతంగా హాజరవ్వాలి మాదిగ జ్ఞాన వనభోజన ప్రారంభికులు :చదలవాడ సూరి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 22/అక్షరం న్యూస్:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని, శ్రీ రామచంద్ర డిగ్రీ కాలేజీ, ఎదురుగా ఉన్న మామిడి తోటలో ఈ నెల 24న సోమవారం రోజున జరుగు మాదిగ జ్ఞాన వనభోజన కార్యక్రమాన్ని కొత్తగూడెం నియోజకవర్గ మాదిగ కుటుంబాలు, జిల్లాలోని మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మాదిగ జ్ఞాన వనభోజన రూపశిల్పి చదలవాడ సూరి పిలుపునిచ్చారు. ఈ రెండవ మాదిగ వనభోజన మహోత్సవమును మాదిగల ఐక్యవేదిక ద్వారా, అన్ని సంఘాలను కలుపుకొని పెద్దల సలహాలు, సూచనలుతో ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నామనీ, ఈ వనభోజన కార్యక్రమానికి ముఖ్య అధితిగా మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, గౌరవ అధితిగా స్థానిక శాసన సభ్యులు కూనంనేని. సంభశివరావు, మాజీ యస్.సి.కార్పొరేషన్ చైర్మన్ డా.పిడమర్తి రవి, ప్రజా యుద్ధ నౌక, గాయకులు ఏపూరి సోమన్నా, ఇటుక రాజు తదితరులు హాజరు అవుతున్నారనీ, అధిక సంఖ్యలో మాదిగలు పాల్గొని వనభోజనాలను విజయవంతం చేయాలని చదలవాడ సూరి పిలుపునిచ్చారు.

## లక్ష్మీదేవిపల్లి ధార ఫంక్షన్ హాల్ నందు మెగా హెల్త్ క్యాంప్

- మెగా హెల్త్ క్యాంప్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి భద్రాద్రి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు: దారా రమేష్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 22/అక్షరం న్యూస్: నేడు లక్ష్మిదేవిపల్లి మండల కేంద్రంలోని దారా ఫంక్షన్ హల్ లో హైదరాబాద్ అగస్త్య హాస్పిటల్ సహకారంతో ఏర్పాటు చేసిన మెగా మెగా హెల్త్ క్యాంప్ ను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దారా రమేష్ కోరారు. ఈ సందర్భంగా దారా రమేష్ మాట్లాడుతూ నేడు (ఆదివారం) ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు జరగనున్న ఈ క్యాంప్ లో దాదాపు 50 మంది హైదరాబాద్ కు చెందిన ప్రముఖ వైద్యులు పాల్గొననున్నారని తెలిపారు. ఆర్థోపెడిక్, న్యూరాలజి, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, కార్డియాలజీ, జనరల్ మెడిసిన్, ఫిజియోథెరపీ వైద్య నిపుణులు రానున్నారని, అంతేకాకుండా వైద్యులు సూచనల మేరకు 2డి ఇకో, బి.ఎమ్.డి, ఈ.సి.జి, ఎక్స్ రే, షుగర్ తదితర వైద్య పరీక్షలు ఉచితంగా చేయనున్నట్టు తెలిపారు. జిల్లా ప్రజలు ఈ మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకుని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అంతేకాక కొత్తగూడెం పట్టణానికి సరళ వాలంటరీ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ కూడా ఏర్పాటు చేశామని, తలసేమియా పిల్లలకు చేయూత అందించాలన్న సంకల్పంతో ఏర్పాటు చేయనున్న ఈ క్యాంపులో యువత సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి రక్తదాన శిబిరంలో భాగస్వాములు కావాలని కోరారు.

## ఇంటి పట్టాల పంపిణీ ప్రక్రియ వెంటనే ప్రారంభించాలి

- ఎన్నికలు జరిగి 2 సంవత్సరాలు దాటినా ఇంటి పట్టాల పంపిణీ ఊసే లేదు జేబీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ : యెర్రా కామేష్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 22/ అక్షరం న్యూస్

: జీ.ఓ.నెం 76 ద్వారా ఇంటి పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్కరికీ ఇంటి పట్టాలు పంపిణీ చేయాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ(జేబీపీ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం పట్టణంలో ఎన్నో ఏళ్ళుగా నివాసముంటున్న వారికి యాజమాన్య హక్కులు కల్పించాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం జీ.ఓ.76 ప్రవేశ పెట్టగా సుమారు 2 వేల మందికి పైగా దరఖాస్తులు చేసుకున్నారని దరఖాస్తుతో పాటు డబ్బులు కూడా కట్టారని ఎన్నికల కోడ్ అమలులోకి రాగానే పట్టాల పంపిణీ ప్రక్రియను నిలిపివేశారని, ఎన్నికలు జరిగి 2 సంవత్సరాలు దాటినా నేటికీ పట్టాల పంపిణీ ప్రక్రియ ఊసే లేదని, పట్టాల పంపిణీ ప్రారంభించకపోవడంతో ఇల్లులు కొనుగోళ్లు,అమ్మకాలు జరగక ప్రజలు ఆర్థికంగా నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఇంటి పట్టాలు పంపిణీ చేయాలని లేనియెడల భవిష్యత్తులో పెద్దయెత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## కృష్ణవేణిలో బాలికల ఆరోగ్య అవగాహన కార్యక్రమం



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

విద్యార్థినుల ఆరోగ్య అవగాహన కార్యక్రమంఅడ్డగుంటపల్లి కృష్ణవేణి పాఠశాలలో శనివారం విద్యార్థినుల కోసం ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంజుల శ్రీనివాస్ రెడ్డి మరియు వైద్య నిపుణురాలు లక్ష్మీవాణి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడిన వైద్య నిపుణురాలు లక్ష్మీవాణి విద్యార్థినుల్లో సాధారణంగా కనిపించే ఆరోగ్య సమస్యలు, వాటి నిరోధక చర్యలు, శుభ్రత, వ్యక్తిగత సంరక్షణ వంటి అంశాలను సవివరంగా వివరించారు. విద్యార్థినుల్లో ఉండే అనుమానాలు, భయాందోళనలను తొలగిస్తూ ధైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో వివిధ తరగతుల విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమం ముగింపు సందర్భంగా మంజుల శ్రీనివాస్ రెడ్డి పాఠశాల తరఫున వైద్య నిపుణురాలు లక్ష్మీవాణికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, విద్యార్థినులకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం అందిస్తామని పేర్కొన్నారు.

## గెజిట్ చేసిన కార్మిక సంకేతాల రద్దుకై కార్మికులు ఐక్యంగా పోరాడాలి ఎన్టిపిసి లేబర్ గేటు వద్ద గెజిట్ పత్రాలు దహనం




జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా రామగుండం ఎన్టిపిసి ప్రధాన గేటు ఎదుట శనివారం ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం గెజిట్ చేసిన కొత్త కార్మిక సంకేతాల (లేబర్ కోడ్లు)ను నిరసిస్తూ గెజిట్ పత్రాలను దహనం చేశారు. కార్మికుల హక్కులను హరించే విధంగా ఈ సంకేతాలు రూపొందించాయని ఆరోపిస్తూ భారీ నిరసన తెలిపారు.నిరసన సందర్భంగా టీయూసీఐ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు తోకల రమేష్, జిల్లా కార్యదర్శి ఈసంపల్లి రాజేందర్ మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం నాలుగు కొత్త కార్మిక సంకేతాలను అమల్లోకి తెచ్చే నిర్ణయం పూర్తిగా కార్మిక వ్యతిరేకమని అన్నారు. సార్వత్రిక సమ్మెలు, దేశవ్యాప్త నిరసనలను లెక్కచేయకుండా సంకేతాలను గెజిట్ చేయడం నిరంకుశత్వానికి నిదర్శనమని విమర్శించారు.ఇప్పటి వరకు 100 మందికి పైగా కార్మికులు పనిచేసే కర్మాగారాల్లో లే-ఆఫ్, లేదా లాకౌట్ చేయాలంటే ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. అయితే కొత్త సంకేతాల్లో ఈ పరిమితిని 300 మందికి పెంచి యాజమాన్యాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారని పేర్కొన్నారు. దీని వల్ల చిన్న, మధ్య తరహా పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల ఉద్యోగ భద్రత పూర్తిగా దెబ్బతింటుందని చెప్పారు. పరిశ్రమ మూసివేస్తామని బెదిరించి కార్మికుల హక్కులపై దాడి చేసే పరిస్థితి తలెత్తుతుందని అన్నారు.ఈ నాలుగు సంకేతాల ద్వారా కార్పొరేట్ యాజమాన్యాలకు అనేక రకాల అధికారం ఇచ్చి, కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అందువల్ల 29 పాత కార్మిక చట్టాలను కొనసాగించాలని, కొత్త సంకేతాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలోని కార్మిక వర్గం ఏకతాటిపైకి వచ్చి మోదీ ప్రభుత్వ చర్యలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో కలవల రాయమల్లు, సదానందం, స్వరూప, రాజయ్య, లత, మధునమ్మ, నరసయ్య తదితర టీయూసీఐ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## రామగుండం రైల్వే కొత్త అధికారికి సిఐటియు సన్మానం



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం రైల్వే విభాగానికి కొత్తగా బాధ్యతలు స్వీకరించిన అధికారి ప్రభాకర్ కి శనివారం రామగుండం రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల సంఘం (సీటీయూ ఆధ్వర్యంలో) ఘన సన్మానం నిర్వహించింది. పూల మొక్క అందించి, శాలువా కప్పి ఆయనను అభినందించారు.ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు రైల్వే కాంట్రాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి, వాటి పరిష్కారంలో సహకారం అందించాలని కోరారు.కార్యక్రమంలో సంఘ సలహాదారు ఎన్. బిక్షపతి, గౌరవ అధ్యక్షులు ఎం. రామాచారి, అధ్యక్షులు ఎం.డి. యాసిన్, ప్రధాన కార్యదర్శి బొంకూరు మహేష్, కోశాధికారి కే. తిరుపతి, అలాగే ప్రదీప్ బాబు, రామకృష్ణ, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖని ప్రభుత్వ హాస్పిటల్ నందు సదరం / యూ.డి.ఐ.డి క్యాంపుల నిర్వాహణ

• జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని



పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ -22 అక్షరం న్యూస్‌బీ

పెద్దపల్లి జిల్లాలో ప్రతినెల సదరం/యూ.డి.ఐ.డి క్యాంపుల నిర్వాహణ రామగుండం ,గోదావరిఖని ప్రభుత్వ హాస్పిటల్ నందు పారదర్శకముగా నిర్వహించడం జరుగుతుందని జిల్లావారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రతి నెల వారిగా జిల్లాలో 21 కేటగరీలకు సంబందించిన దివ్యాంగులకు ఆయా తేదిలలో సదరం/యూ.డి.ఐ.డి. క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని ,పెద్దపల్లి జిల్లాలో నవంబర్-2025 నెలకు సంబందించి,తేది:26 నవంబర్ న శారీరక వికలాంగులకు,28 నవంబర్ న చెవిటి వారికి,29 నవంబర్ కళ్ళు,దృష్టి లోపం గల వారికి క్యాంపులు నిర్వహించబడుతుందనిపెద్దపల్లి జిల్లాలో కొత్తగా వికలత్వం సంబందించి మీ సివా నందు సదరం/ యూ.డి.ఐ.డి. నమోదు చేసుకున్న, రెన్యూవల్ గురించి నమోదు చేసుకున్న వారు, మీకు 'ఏ' తేదిన రమ్మని సమాచారము,ఫోన్ వచ్చిన వారు ఆయా తేదిలలో సదరం/యూ.డి.ఐ.డి క్యాంపునకు మీ వికలత్వమునకు సంబందించిన పూర్తి సమాచారంతో క్యాంపునకు హాజరు కావలని, క్యాంపునకు హాజరు అయిన తదుపరి సంబందిత ధృవీకరణ సర్టిఫికెట్ (యూ.డి.ఐ.డి.)కార్డు మీ ఇంటి అడ్రస్ వివరములకు పోస్టు ద్వార వస్తుందని తెలిపారు.ఎవరైన మధ్యవర్తులు,హాస్పిటల్ సిబ్బంది,ఇతర సిబ్బంది, మిమ్ములను డబ్బులు, ఇతర ఏ విధముగానైనా ప్రలోభాలకు గురి చేసి సర్టిఫికెట్ వచ్చేల చేస్తామని మిమ్ములను సంప్రదిస్తారో అట్టి వారి వివరాలు జిల్లా కలెక్టర్ కార్యాలయం,జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పెద్దపల్లి రూమ్:నెంబర్.201 నందు వారి వివరాలు అందించగలరని,క్యాంపుకు వచ్చే దివ్యాంగులకు సంబంధం లేని వ్యక్తులు సదరం క్యాంపు ఆవరణలో పలుమార్లు కనిపించినచో ఆ వ్యక్తుల వివరాలు పోలీసు శాఖకు చర్య నిమిత్తం సమాచారం ఇవ్వబడుతుందనిజిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని ఆ ప్రకటనలో తెలిపారు.

## లేబర్ కోడ్ ల అమలు నోటిఫికేషన్ కాపీల దగ్ధం చేసిన సిఐటియు



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

కేంద్ర%శీ%లోని మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్ లను అమలు చేయాలని విడుదల చేసిన నోటిఫికేషన్ వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రామగుండం రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నోటిఫికేషన్ కాపీని దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ బిక్షపతి మాట్లాడుతూ కేంద్రంలోని మోడి ప్రభుత్వం యజమానులకు కనుకూలంగాకార్మికులను కట్టు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేయడానికి సిద్ధమైంది లేబర్ కోడ్స్ అమల్లోకి వస్తే కార్మికుడు సంఘం పెట్టుకొనే హక్కు సమ్మె వేసే హక్కు సామాజిక భద్రతకు కోల్పోతారని అన్నారు కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాల్ని రక్షించుకోవాలనికోవాలని అందుకు కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి ఎం రామాచారి రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎండి యాసిన్ ప్రధాన కార్యదర్శి బొంకురి మహేష్, కే తిరుపతి, ప్రదీప్, రామకృష్ణ, బాబు పాల్గొన్నారు.

## గంగారం మండలంలో మంత్రి సీతక్క పర్యటన




మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ నవంబర్22 (అక్షరం న్యూస్

గంగారం మండలం లోనితెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణభివృద్ధి స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు మన ప్రియతమ నాయకురాలు ధనసరి అనసూయ సీతక్కగారు రేపు అనగా ఆదివారం రోజుగంగారం మండల కేంద్రం లోని రైతు వేదిక లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంనీకి ముఖ్య అతిధిగా విచ్చేస్తున్నారు కావున గంగారం మండలం లోని కాంగ్రెస్ పార్టీ జిల్లా స్థాయి నాయకులు, మండల స్థాయి నాయకులు, మాజీ జడ్పీటీసీ లు మాజీ ఎంపీపీ లు, ఎంపీటీసీ లు, మాజీ సర్పంచ్ లు, సింగల్ విండో డైరెక్టర్ లు, బ్లాక్ అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులు, ప్రింట్ %డ%ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు, పాత్రికేయ మిత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరు సకాలంలో హాజరు కావాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు కోరారు

# భద్రాద్రి జిల్లా స్థాయి శాస్త్ర వైజ్ఞానిక ప్రదర్శనను విజయవంతం చేయండి






• ప్రతి పాఠశాల నుండి నమూనాలతో విద్యార్థులు పాల్గొనేలా ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలి

• శాస్త్ర వైజ్ఞానిక ప్రదర్శన సన్నాహక సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారిణి : బి నాగలక్ష్మి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 22/అక్షరం న్యూస్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగే జిల్లా స్థాయి శాస్త్ర వైజ్ఞానిక ప్రదర్శన ను విజయవంతం చేయాలని జిల్లా విద్యాశాఖాధికారిణి బి నాగలక్ష్మి పిలుపునిచ్చారు. నవంబర్ 25, 26, 27 మూడు రోజుల పాటు సెయింట్ మేరీస్ బాలికల ఉన్నత పాఠశాల కొత్తగూడెం నందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ను నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారిణి పేర్కొన్నారు . పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలనీ జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి కోరారు . శనివారం జరిగిన సన్నాహక సమావేశంలో సైన్స్ ఫెయిర్ విజయవంతం చేయడానికి గాను ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులతో పలు రకాల కమిటీలను వేశారు . ఈ కమిటీలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చైర్మన్ గాను, జిల్లా విద్యాశాఖాధికారి నాగలక్ష్మి కన్వీనర్ గాను, కో కన్వీనర్ లుగా జిల్లా సైన్స్ అధికారి బి.సంపత్ కుమార్ తో పాటు

జిల్లా స్థాయి అధికారులు ప్రభుత్వ పరీక్షల అధికారి ఎస్ మాధవరావు, జిల్లా డిసిఈబి అధికారి బి నీరజ, జిల్లా మానిటరింగ్ అధికారులు నాగ రాజ శేఖర్, అన్నామణి , సతీష్,సైదులు,కిరణ్ లు ఎక్సక్యూటివ్ మెంబెర్లుగా వ్యవహరిస్తారని వివరించారు.సైన్స్ ఫెయిర్ లో పలు రకాల కమిటీలకుపలు మండలాల నుండి సీనియర్ ప్రధానోపాధ్యాయులు కన్వీనర్స్ గాను, సీనియర్ ఉపాధ్యాయులు కో కన్వీనర్ లు గాను ఉంటారని తెలిపారు .ప్రతిష్టాత్మకంగా మూడు రోజుల పాటు జరిగే ఈ సైన్స్ ఫెయిర్ లో పాల్గొనే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం ఇబ్బందులు తలేత్తకుండా ఏర్పాట్లు చేయాలనీ కమిటీల బాధ్యులను తధనుగుణంగా కృషి చేయాలనీ కోరారు .7 రకాల అంశాలతో ఈ సైన్స్ ఫెయిర్ జరుగుతుందని, ప్రతి పాఠశాల నుండి నమూనాలతో విద్యార్థులు పాల్గొనేలా ప్రధానోపాధ్యాయులు మరియు సైన్స్ ఉపాధ్యాయులు మరింత గా కృషి చేయాలన్నారు .ఈ సన్నాహక సమావేశంలో సైన్స్ అధికారి సంపత్ కుమార్, మాధవరావు, నాగరాజ శేఖర్ , సైదులు ,సతీష్,లక్ష్మి ,బాలాజీ, సత్యనారాయణ, మీడియా ఇంచార్జ్ షేక్ దస్తగిరి సమస్త కమిటీల బాధ్యులు ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మేడిపల్లి సెంటర్లో 4 లేబర్ కోడ్ల అమలు నోటిఫికేషన్ల దగ్ధం





• లేబర్ కోడ్ ల అమలు నోటిఫికేషన్లను రద్దు అయ్యేవరకు కార్మిక వర్గం • పోరాడాలలి.లి •:గీట్ల లక్ష్మారెడ్డి సిఐటియు ఏరియా కన్వీనర్ పిలుపు

జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా నాలుగు లేబర్ కోడ్లను అదే రోజు నుండి అమలు చేయాలని 21.11.2025న విడుదల చేసిన నోటిఫికేషన్లను సిఐటియు ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు ఏరియా కన్వీనర్ గీట్ల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, తరతరాలుగా కార్మిక వర్గం పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కేంద్రంలోని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చింది. కనీస వేతనాలు కోడ్ 2019 లో, పారిశ్రామిక సంబంధాల కోడ్, సామాజిక భద్రత కోడ్, వృత్తి పరమైన భద్రత, ఆరోగ్యం మరియు పని పరిస్థితుల కోడ్లను 2020లో తీసుకొచ్చింది. సిఐటియు ఇతర సంఘాలతో కలుపుకొని 2020 నుండి 2025 జూలై 9 సమ్మె వరకు ఈ లేబర్ కోడ్లను రద్దు చేయాలని 5 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలు చేసింది. కార్మిక వర్గం నుండి వచ్చిన వ్యతిరేకతను దృష్టిలో ఉంచుకొని ఈ ఐదేళ్లు అమలు చేయలేకపోయింది. బీహార్ ఎన్నికల్లో గెలుపుతో అధికార మదంతో కార్పొరేట్ల ప్రయోజనాల కోసం, గరిష్ట లాభాల కోసం, కార్మికుల హక్కులను, సంక్షేమానికి నష్టం కలిగించడానికి ఏకపక్షంగా వెంటనే అమల్లోకి తీసుకురావడాన్ని సిఐటియు వ్యతిరేకిస్తుంది. కార్మిక వర్గం ఈ నాలుగు లేబర్ కోడ్లు రద్దయేంతవరకు పోరాటాలకు చేయాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా 2025 నవంబర్ 26న దేశవ్యాప్తంగా జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాలు, అన్ని కలెక్టరేట్ల ముందు పరిశ్రమల ముందు నిరసనలు తెలియచేయాలని కార్మిక సంఘాల ఐక్యవేదిక ఇచ్చిన పిలుపును జయప్రదం చేయాలని రామగుండం పారిశ్రామిక ప్రాంత కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ బిక్షపతి, జిల్లా కోశాధికారి ఎం రామాచారి, సిఐటియు ఎన్ టి పి సి రామగుండం ఏరియా కమిటీ కన్వీనర్ గీట్ల లక్ష్మారెడ్డి, సిఐటియు నాయకులు ఎండి యాకూబ్, ఆడెపు రమేష్, అక్కపాక శంకర్, టి.లక్ష్మయ్య, సునీత, రాణి, లక్ష్మణ్ మధునయ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చెత్తను కాల్చడం వల్ల పర్యావరణంపై దుష్ప్రభావం




జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

చెత్తను కాల్చడం వలన పర్యావరణం పై దుష్ప్రభావం పడుతుందని ప్రజల్లో అవగాహన కల్పించడానికి జిల్లా నేషనల్ గ్రీన్ క్రాప్స్ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్ ను అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు) , రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ జె.అరుణశ్రీ



శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెత్తను తగలబెట్టడం నేరమని ఇందుకు ఐదు వేల రూపాయల జరిమానాతో పాటు బాధ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ గ్రీన్ కార్ప్స్ కోఆర్డినేటర్, తెలంగాణ పర్యావరణ విద్య బ్రాండ్ అంబాసిడర్ గూళ్ళ అంజన్ కుమార్, నగర పాలక సంస్థ ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మధుకర్ పాల్గొన్నారు

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609